


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 30 నవంబర్ 2025

పేజీలు 13


## పరకామణి చోరీ విచారణ.. తుది దశకు




### దుష్ట చతుష్టయం శ్రీకృష్ణ జన్మస్థానానికే.. ◀▶ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** గత వైసిపి పాలనలో జరిగిన పరకామణి చోరీ సంఘటనపై సిఐడి విచారణ తుది దశకు చేరుకుందని,దుష్ట చతుష్టయమైన అప్పటి టీటీడీ బోర్డు చైర్మన్లు వైవి. సుబ్బారెడ్డి,భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి, ఎక్స్ అఫీషియో సభ్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లు శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్లడం తథ్యమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు 2023 ఏప్రిల్ 29వ తేదీ పరకామణిలో రవికుమార్ అనే వ్యక్తి విదేశీ కరెన్సీ దొంగిలించిన నాటి నుంచి,ఇతడిని పట్టుకున్న అప్పటి విజిలెన్స్ ఏవిఎస్ఓ సతీష్ కుమార్ తిరుమల వన్ టౌన్ పిఎస్ నందు ఫిర్యాదు చేసిన సంఘటన,తరువాత లోక్ అదాలత్ లో రాజీ చేసుకున్న సందర్భం వరకు ఉన్నటు వంటి స్పష్టమైన ఆధారాలను డాక్యుమెంట్స్ తో సహా మీడియాకు చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులు ప్రేమతో తిరుమల శ్రీవారికి సమర్పించిన కానుకలను దొంగిలించిన ఒక దొంగకు పాపాత్ములు, గజదొంగలైన ఈ దుష్ట చతుష్టయం అండగా నిలవడం బాధాకరమన్నారు. పరకామణిలో చోరీ చేసిన రవికుమార్ అనే వ్యక్తిని ఏవీఎస్ఓ సతీష్ కుమార్ పట్టుకుని వెంటనే తిరుమల వన్ టౌన్ పిఎస్ లో ఫిర్యాదు చేయడం,అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచే ఈ వ్యవహారంని వెనకుండి మిగతా 5లో..

### మాదకద్రవ్యాలను నిర్మూలించే దిశగా

## పోలీస్‌శాఖ కఠిన చర్యలు

### 6 మంది నేరచరిత్ర గల వ్యక్తులపై పిడి యాక్ట్ అమలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో గంజాయి, డ్రగ్స్ రవాణా, నిల్వ, విక్రయం, వినియోగం వంటి మాదకద్రవ్య నేరాలను పూర్తిగా నిర్మూలించే దిశగా జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తోంది. ఈ నేరాలలో పదేపదే పాల్గొంటున్న నిందితులను గుర్తించి, ప్రజా శాంతి భద్రతకు భంగం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు మరింత కఠినతరం చేసింది తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఇప్పటికే 07 మంది నేరస్థులపై పిడి యాక్ట్ అమలు చేసింది జిల్లా పోలీస్ శాఖ, తాజాగా గంజాయి/డ్రగ్స్ సంబంధిత నేరాలకు వరుసగా పాల్పడుతున్న 06 మంది వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేసింది. తిరుచానూరు, శ్రీకాళహస్తి టౌన్, శ్రీకాళహస్తి I టౌన్ తడ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులను పరిశీలించి, నిందితుల నేరచరిత్రను పరిగణలోకి తీసుకుని ఎన్ డి పి ఎస్, పి డి యాక్ట్ పిఐటి అమలు చేయడం జరిగింది. మిగతా 5లో..







- రోడ్లపై బురద.. దానికి తోడు డ్రైనేజి మురుగు
- నడవలేని స్థితిలో ప్రజానీకం
- మా సమస్యపై కాస్త దృష్టి పెట్టండి సారూ..!

### అధ్వాన్నంగా

## మన్నే ముత్తేరి గ్రామం

**సూళ్లూరుపేటరూరల్,మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని మన్నే ముత్తేరి గ్రామంలోని హరిజనవాడ పరిస్థితి దారుణంగా ఉంది. అసలే ఒక ప్రక్క వైరల్ జ్వరాలతో అల్లాడుతున్నారు. దానికి తోడు కురుస్తున్న వర్షాలకు సిమెంట్ రోడ్లు పైన బురద, మరో ప్రక్క డ్రైనేజీ నీళ్ళు రోడ్లు పైకి రావడంతో ఆ గ్రామంలోని ప్రజలు నడిచేందుకు వీలు లేకుండ పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పంచాయితీ కార్యదర్శి కి తెలియ పరిస్తే మేము చేసేది ఏమి లేదు. మీరు మీ మురికి నీటిని రోడ్ల పైకి రాకుండ చూసుకోవాల్సిన బాధ్యత ఉండాలని సమాధానం చెప్పారు. ఆ గ్రామంలో ఎక్కడ చూసిన సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలవులను నిర్మించినప్పటికి ప్రయోజనం లేదు, గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ పేరుతో మండల స్థాయి అధికారులు గ్రామాల్లో పర్యటించి ఆ సమయానికి ఒక ట్రాక్టర్, లేదా గత ప్రభుత్వంలో మిగతా 2లో..

ఆ గ్రామంలో ఎక్కడ చూసిన సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలవులను నిర్మించినప్పటికి ప్రయోజనం లేదు, గ్రామాల్లో క్లీన్ అండ్ గ్రీన్ పేరుతో మండల స్థాయి అధికారులు గ్రామాల్లో పర్యటించి ఆ సమయానికి ఒక ట్రాక్టర్, లేదా గత ప్రభుత్వంలో ఇచ్చిన మూడు చక్రాల బండితో చెత్తను తరలించడంతో మా పని అయిపోయిందని చేతులు తుడుపేసుకుంటారు.



## దిత్వా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు, గాలులు తలెత్తే అవకాశాలు ఉన్న నేపథ్యంలో జిల్లా ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం తుఫాన్‌పై ఓ ప్రకటన విడుదల చేశారు. 5లో



5 లో

## ఎస్సీ, ఎస్టీల సమస్యలపై తక్షణమే పరిష్కారం చూపాలి

### ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి.. కమిటీ చైర్‌పర్సన్ జిల్లా కలెక్టర్

## అధ్వానంగా మన్నే ముత్తేరి గ్రామం..

ఇచ్చిన మూడు చక్రాల బండి తో చెత్తను తరలించడంతో మా పని అయిపోయిందని చేతులు తుడుపేసుకుంటారు. కాని ఇప్పటి వరకు గ్రామాల్లో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించక పోవడంతో గ్రామాల్లో పారిశుధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. గ్రామ సర్పంచ్ లు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను సెక్రటరీల ద్వారా ఎలా డ్రా చేసుకోవాలి అన్న ఆలోచన తప్పా ప్రజలు పడుతున్న కష్టాలను గూర్చి పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక నైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ను గ్రామాల్లో కూడ పాటించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇటు ప్రజాప్రతినిధులు, అధికారులు మా గ్రామం వైపు చూసి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## మండల స్థాయిలో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు



**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** తవణంపల్లి మండల కేంద్రం తవణంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) అరగొండ ప్రాథమిక మరియు ఉన్న త పాఠశాల ఉపాధ్యా యులకు మండల స్థాయిలోక్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి హేమలత మరియు మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో భాగంగా పురుషుల ఉపాధ్యాయులకు క్రికెట్ మరియు మహిళ ఉపాధ్యాయులకు త్రో బాల్స్ నిర్వహించడం జరిగింది. మండల స్థాయిలో గెలుపొందిన ఉపాధ్యాయులకు కాంసిడెన్స్ లెవెల్ "క్రీడా పోటీలో నిర్వహిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి మరియు క్లస్టర్ కో కన్వీనర్ శివ , పిడిలు డాక్టర్ లలిత .హంస మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** ద్విత్వా తుపాన్ కారణంగా రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శనివారం వ్యవసాయ శాఖ ఏడిఏ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.రైతులు వర్షపు నీటిని పంట పొలములో నుండి బయటకు వెల్లెలాగ ముందుగానే పొలము గట్లును కొంత మేర కట్ చేసి ఉండవలెనని తద్వారా పంట పొలం నుండి నిలిచి ఉన్న నీటిని బయటకు పంపి పంట నష్టాన్ని నివారించవచ్చు అని, నీటిలో మునిగిన వరి కోసం, ధాన్యాలు మొలకెత్తకుండా కాపాడటానికి, అదనపు నీటిని తీసివేసిన తర్వాత 5% సాధారణ ఉప్పు ద్రావణాన్ని (ఒక లీటరు నీటిలో 50 గ్రాముల సాధారణ ఉప్పు) చల్లుకోవాలని . ఇది ధాన్యం మొలకెత్తకుండా మరియు ధాన్యం రంగు మారకుండా నిరోధిస్తుంది అని, ఇప్పటికే కోసిన వరిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలి. వర్షాలు తగ్గే వరకు వరి పంటను కోయవద్దు. అన్నారు.

## సరితాకు డాక్టరేట్




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయూ రసాయన శాస్త్రంలో పీహెచ్డీ పొందిన విద్యార్థిని డి సరితకు మరో డాక్టరేట్ ప్రధానం చేశారు. స్యామ్ గ్లోబల్ వర్సిటీలో ఆమె ప్రొఫెసర్ అఖిలేష్ సింగ్ కుమార్ యోగా రంగంలో ఎఫెక్ట్ ఆఫ్ యోగా ఇంటర్వేన్షన్ ఆన్ నియోనాటల్ ఆట్ కమ్స్ అనే అంశంపై పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నుంచి పీహెచ్.డి పట్టా ఆమెకు అందజేశారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే తన అభిమతం అని పేర్కొన్నారు. ఆమెకు పిహెచ్డి పట్టా రావడం పట్ల పలువురు అధ్యాపకులు వారి కుటుంబ సభ్యులు అభినందించారు.

# దిత్వా తుఫాన్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..ఆర్డీవో కిరణ్మయి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్నందున సూళ్లూరుపేట డివిజన్లోని అన్ని మండలాలలో ఉన్న ప్రజలు ధిత్వా తుఫాన్ తో అప్రమత్తంగా ఉండాలని సూళ్లూరుపేట ఆర్డీవో ఇ.కిరణ్మయి తెలిపారు.నదులు ,చెరువుల పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో సూచించారు. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసిల్దారులు తుఫాన్ ప్రభావాన్ని ప్రజలకు తెలియజేయవలసిందిగా ఆదేశించారు.. నేటి నుండి ఒకటవ తేదీ వరకు చేపల వేటకు వెళ్లకూడదని మత్స్యకారులకు సూచించారు. గ్రామాలలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ ప్రభావానికి అనుగుణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు.

## దిత్వా తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. అనిల్ రెడ్డి



**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** వాతావరణ శాఖ అధికారుల ఆదేశాల మేరకు దిత్వా తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లాలో బారీ వర్షాలు ఈ దుర గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది ని దీని ప్రభావం 4 రోజులు గా ఉంటుంది ని దీంతో సూళ్లూరుపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి తెలిపారు, ఆయా గ్రామాల్లోని ప్రజలు అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# రొంపిచెర్లను మదనపల్లి జిల్లాలో కలపాలి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలాన్ని మదనపల్లి జిల్లాలో కలపాలని మండల ప్రజలు తహసీల్దార్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. పుంగనూరు నియోజకవర్గంలోని రొంపిచెర్ల మండలాన్ని చిత్తూరు జిల్లాలో ఉంచి, చిత్తూరు రెవిన్యూ డివిజన్గా కేటాయించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మదనపల్లి జిల్లా, పీలేరు రెవెన్యూ డివిజన్ కు 3 కిలోమీటర్ల దూరంలో రొంపిచెర్ల మండలం ఉందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రెవిన్యూ డివిజన్ చిత్తూరుకు కేటాయిస్తే మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రొంపిచెర్ల మండలాన్ని పీలేరు రెవెన్యూ డివిజన్ లో కలపకుండా ఉంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వాటర్ షెడ్ చైర్మన్ కె.హరి క్రిష్ణా రెడ్డి, దూదేకుల నూర్భాష సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మడూరు నూరేషా, మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఓబులేషు, మైనార్టీ నాయకులు బావాజీ సాహెబ్, మండల దివ్యాంగుల సంఘం సభ్యులు ఆనంద రాజు, ప్రజలు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎన్‌జిఓ నూతన కార్యవర్గం ఎంపిక




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఏపీఎన్జిఓ అసోసియేషన్ తిరుపతి నగర శాఖ నూతన కార్యవర్గం ఎంపికైంది. శనివారం ఎన్జీవో భవన్లో జరిగిన కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా ఈశ్వరయ్య, స్వర్ణలత, పరిశీలకులుగా రఘు వ్యవహరించారు. ఎం శ్రీనివాసులు, బి లలిత్ కుమార్ ప్యానల్ ర్యాలీగా తరలివచ్చి ఎలక్షన్ ఆఫీసర్ కు నామినేషన్ సమర్పించారు. తాలూకాలోని 20 పోస్టులకు గాను ఒక్కొక్క పోస్ట్ కి ఒక్కొక్క నామినేషన్ దాఖలు అయ్యాయి. దీంతో ఎన్నికల అధికారి శాఖ అధ్యక్షులుగా ఎం శ్రీనివాసులు, సహ అధ్యక్షులుగా పి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్ శ్రీధర్,బి రజిని, బి రాజగోపాల్, సి మోహన్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా టీ భువనేశ్వరి, కార్యదర్శిగా బి లలిత్ కుమార్, కార్యనిర్వహణ కార్యదర్శిగా వి రమణ, సహ కార్యదర్శులుగా, టి.శ్రీచరణ్, కె.వి కోదండ రామయ్య, కే.జయ శంకర్, ఎస్ రూపా శ్రీకాంత్, పి వాణిశ్రీ, మహిళా సహ కార్యదర్శిగా సి పద్మజ,కోశాధికారిగా పి చెన్నకేశవులు, డి ఈ సి మెంబర్లు ఎం లావణ్య, ఎం ముని చంద్ర,సి గంగాధర్, పి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో జిల్లా చైర్మన్ సురేష్ బాబు నూతన కార్యవర్గ సభ్యులకు అభినందన తెలియజేశారు. ఈ ఐక్యత తోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా అలపర్తి విద్యాసాగర్, కార్యదర్శిగా డివి రమణ కృషి చేస్తారని తెలిపారు. వారు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఉద్యోగులకు రావలసిన సుమారు 15 వేల కోట్ల రూపాయల వరకు బకాయిలను విధులు చేసినట్లు తెలిపారు. హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కార దిశగా ముందుకెళ్తున్నారని, వీరి ఆధ్వర్యంలో రావలసిన డి ఏ లు, పిఆర్సి ని సాధిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన ఐ.ఎఫ్.ఎస్ నీరజ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలయిన కుప్పం, గుడిపల్లి, శాంతిపురం, రామకుప్పం మండలాలలో పలు ప్రకృతి వ్యవసాయ పంట పొలాలని ఆర్.వై.ఎస్.ఎస్-ఏపీసిఎన్ఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.నీరజ ఐ.ఎఫ్.ఎస్, రిటైర్డ్ సందర్శించి రైతులతో ప్రస్తుత ప్రకృతిసాగు పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రకృతి సాగు చేస్తున్న రైతులను కలిసి ప్రకృతిసాగుపై రైతులు అవగాహన కలిగివుండాలని, ప్రకృతిసాగు శిక్షణ ఇవ్వడానికి ఆర్.వై.ఎస్.ఎస్ సిబ్బంది సిద్ధంగా వున్నారని తెలిపారు. ప్రకృతిసాగు ఉత్పత్తుల వినియోగం పెరగాలని అది సాగుతోనే సాధ్యం అని ప్రకృతిసాగు పై దృష్టిసారించి ప్రకృతిసాగు ఉత్పత్తుల వినియోగంతో ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలని రైతులకు సూచించారు. అదేవిదంగా బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్స్ ను సందర్శించారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అదేశానుసారం ప్రకృతి సేద్యాన్ని అధికారులు ఎక్కువగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం అమృతవల్లి, కుప్పం నోడల్ ఆఫీసర్ బాజీబాబు, ఆర్.వై.ఎస్.ఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కోటర్వేడు పంచాయతీ, గుండ్ల హరిజనవాడ గ్రామంలో వీధి దీపాలు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం నగరం మండలం, కొటార్వేడు పంచాయితీ గుండ్ల హరిజనవాడ గ్రామంలో వీధి దీపాలు లేకపోవడంతో గ్రామం చీకటి మయంలో ఉందని గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ దృష్టికి తేవడంతో వెంటనే స్పందించి , మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రమౌళికి చెప్పడంతో వెంటనే గ్రామంలో వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామస్తులు స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ కు ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి మండల పార్టీ అధ్యక్షులు చంగల్రాయ్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి రాజన్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్వీయూతో ఎస్ఆర్ఎం అవగాహన ఒప్పందం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారత దేశ భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానాలను ముందుకు తీసుకెళ్లడానికి ఎస్వీయూ, ఎస్ఆర్ఎం వర్సిటీల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఎస్వీయూలో శని వారం వీసీ టాటా నర్సింగరావు, ఎస్ఆర్ఎం అధికారులు ఒప్పందపు పత్రాలను మార్చు కున్నారు. ఈ సందర్భంగా ఎస్వీయూ వీసీ



మాట్లాడుతూ డీప్ టెక్ రంగాలలో జాతీయ పురోగతిని వేగవంతం చేసేందుకు, సూపర్ కంప్యూ టింగ్, క్వాంటం క్విట్లు, క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం నావిగేషన్, థిన్-ఫిల్మ్ టెక్నాలజీలు, డైమండ్ థిన్- ఫిల్మ్ పరిశోధన, సముద్రపు నీటి విద్యుద్విశ్లేషణ, గ్రీన్ హైడ్రోజన్, హైడ్రోజన్ నిల్వ, హైడ్రోజన్-శక్తితో కూడిన డేటా సెంటర్లతో సహా క్లీన్- ఎనర్జీ పరిష్కారాలు వంటి అంశా లపై ఎస్ఆర్ఎం వర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు ప్రపంచ స్థాయిలో పోటీ పడటానికి అధ్యాపకులు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, ఆవిష్కరణ, సహకారం, చురుకైన పరిశోధనలపై రెండు వర్సిటీలో కృషి చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం వీసీ ఆచార్య సతీష్ కుమార్, ఎస్వీయూ రెక్టార్ అప్పారావు, అధికారులు పాల్గొన్నారు.

## దిత్వా తుఫాన్‌తో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– తడ ఎస్సై కె కొండప్ప నాయుడు**



**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కె కొండప్పనాయుడు తెలిపారు. వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న రోడ్డు పై వాహనాలు నడపరా దని, మండలంలోని రైతులు వర్షాలకు పొలాల్లోని పనులు వెళ్ళేట ప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,భారీ వర్షం కారణంగా గ్రామం లో ఉన్న తడిసిన విద్యుత్ స్తంబాలు తాకరాదని,ఆరోగ్య భద్రతలో భాగంగా గర్భిణీలు సురక్షిత ప్రాంతంలో రక్షణ ఏర్పాటుచేసుకోవాలని,బడి బాట పడుతున్న విద్యార్థులను భారీ వర్షాల నేపథ్యంలో ఇంట్లోనే ఉండేటట్టు తల్లితండ్రులు తగు జాగ్రత్తలు తీసు కోవాలని,ఎడ తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో ఏమైనా విపత్కరమైన సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు గాని, తాసిల్దార్‌కు గాని, ఎంపీడీవోకి గాని సమాచారం ఇవ్వాలని కోరారు.

## హక్కులపై అవగాహన అవసరం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కుల మత భేదాలు తగవని ప్రజ లందరు సమానమేనని తహసీల్దార్ సి. హెచ్ హరిక్రిష్ణ అన్నా రు. మండలంలోని కొత్తూరు గిరిజన కాలనీ నందు పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలంతా సామరస్యంగా కలిసి మెలిసి ఉండాలన్నారు.హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కులం,మతం,బేధం,వివక్ష,అంటరానితనం రూపుమాప న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,ఎంపిడిఓ ప్రమీలరాణి, ఎంఈఓ 2 మించల శంకరయ్య ఆర్డబ్ల్యుఎస్ ఏ.ఈ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## చెందోడులో రక్తదాన శిబిరం



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని చెందోడు గ్రామంలో ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మండల పరిషత్ ఏ. ఓ. శివకుమార్ చెందోడు పంచాయతీ సెక్రెటరీ సమాధి. కిరణ్ కుమార్ ప్రారంభించారు. శివకుమార్ 77వ సారి, పంచాయతీ సెక్రటరీ ఎస్ కిరణ్ కుమార్ మొదటిసారి రక్తదానం చేయడం విశేషం. గూడూరు పట్టణానికి చెందిన మేడి పల్స్ బ్లడ్ సెంటర్ రక్తదాత నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ శిబిరంలో అయ్యప్ప భక్తులు కళాశాల విద్యార్థిని విద్యార్థులు తల సేమియా చిన్నారుల కోసం గర్భిణీ స్త్రీల కోసం తరలివచ్చి రక్తదానం చేశారు. తమ ఫౌండేషన్ పిలుపునిచ్చిన వెంటనే రక్తదాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని ఎం.వి. రావు.ఫౌండేషన్.చైర్మన్ ముప్పవరపు. లీలా. మోహన్ కృష్ణ.అభినందనలు తెలిపారు. రక్తదానం చేసిన రక్తదాతలకు సర్టిఫికెట్లను,పండ్లు పంపిణీ చేశారు.నేడు ఉన్న పరిస్థితులు వర్షంలో సైతం రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడగలిగారని రక్తదాతలను మేడి పల్స్ నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి ముప్పవరపు విజయలక్ష్మి, రక్తదాతలు మేడిపల్స్ బ్లడ్ సెంటర్ నిర్వాహకులు వంశి రెడ్డి, టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## దిత్వా తుఫాన్‌తో జాగ్రత్త : ఎస్సై నాగరాజు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రానున్న 72 గంటల్లో కేంద్ర వాతా వరణ శాఖ ఆదేశాలు మేరకు దిత్వా తుఫాన్ దూసుకువస్తున్న నేపథ్యంలో మండలంలోని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని మండల ఎస్సై కె నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం నుండి కురిసిన భారీ వర్షాలకు ఇప్పటికే మండలంలోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయన్నారు. రానున్న దిత్వా తుఫాన్ కారణంగా వరద ప్రవాహం తీవ్రంగా ఉంటుందని మండల ప్రజలు వెంటనే అప్రమత్తం అవ్వాలన్నారు. పిడుగులు పడే సమయంలో చెట్లు, సెల్ టవర్లు, శిథిలావస్థలో ఉన్న భవనాల వద్ద ఉండరాదన్నారు. ముఖ్యంగా పిల్లలు, యువకులు నీటి కుంటలు,కాలువలు, చెరువులు, నదీ పరివాహక, సముద్ర తీర ప్రాంతాల వద్దకు వెళ్ళకుండా వారి తల్లితండ్రులు జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రజలకు ఏమైనా విపత్కరమైన సమస్యలు ఉంటే వెంటనే పోలీస్ శాఖ దృష్టికి తీసుకొని రావాలని మండల ప్రజలను కోరారు.

# సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధే నా ధ్యేయం... ఎమ్మెల్యే నెలవల



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం లోని ఆరు మండలాల్లోని ప్రజలకు రోడ్లు, సాగు, త్రాగు నీరు, ఆరోగ్య, విద్య, సంక్షేమ కార్యక్రమాలు వంటి అంశాలపై కలెక్టర్ సమావేశంలో ప్రస్తావించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ కోరారు. అంతే కాకుండా ప్రజల కోసం కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా ప్రతి శాఖ కూడ మరింత సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం దిత్వా తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్నందున సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను అధికారులు అప్రమత్తం చేసి ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.

## భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని చిత్తూరు రూరల్ మండల తాసిల్దార్ కళ్యాణి తెలిపారు. శనివారం స్థానిక రూరల్ తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భూమి విలువ నానాటికి పెరుగుతుండడంతో భూ తగాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని, ప్రజా సమస్యల పరిష్కార వేదికల్లో భూ సమస్యలపైనే అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తాను చిత్తూరు రూరల్ మండలం తాసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించినట్లు చెప్పారు. ప్రధానంగా భూములకు సంబంధించిన సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఉన్నట్లు చెప్పారు. అలాగే భూ ఆక్రమణ అరికట్టి ప్రభుత్వ భూములను పరిరక్షించనున్నట్లు తెలిపారు. భూమికి సంబంధించిన సమస్యలు ఉన్నవారు నేరుగా తనను రెవెన్యూ కార్యాలయ నిర్వహణ సమయం లో సంప్రదించి పరిష్కరించుకోవాలని కోరారు.

## థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పై శిక్షణ



**వాకాడు మేజర్‌న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఏ.వో శ్రీని వాసులు అధ్యక్షతన స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు , థీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పై ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వివోఏలకి శిక్షణ ఇచ్చారు. మండల పరిషత్ కార్యాలయం ఏవో సి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్రద్ధగా ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వినాలని తద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఏ విధంగా చేరుకోవాలో ప్రణాళిక వేసుకొని క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ గా గ్రామాన్ని తీర్చిదిద్దాలని తెలిపారు. మండల తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు తోపాటు వి.వో.ఏ లకి సూచనలు సలహాలు అందజేశారు, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని శుభ్రత పరిశు భ్రతతో పాటు, గ్రామాలలో పచ్చదనం ఉండే విధంగా చర్యలు తీసుకో వాలని తహశీల్దార్ సూచించారు. శిక్షణ కార్యక్రమానికి ట్రైనర్ గా పంచాయతీ కార్యదర్శి హుస్సేన్ భాషా వ్యవహరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హుస్సేన్ బాషా, ఏ.పీ.ఎం పోలమ్మ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలచెరువు బాధితులకు నిత్యావసరాలు పంపిణీ



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** కెవిబి పురం మండలం కళ తూరు గ్రామంలో ఎస్ ఏ ఎల్ సి ఈస్ట్ మిషన్ కాంపౌండ్ బిష ప్ మైఖేల్ బాబు, బత్తిని విజయ్ కుమార్ , ట్రెజరర్ అనురాగ హర్ష, శ్రీకాళహస్తి లూధరన్ చర్చి కమిటీ, వాకాడు చర్చి కమిటీ, ఓజిల్ చర్చి కమిటీ, పుత్తూరు స్త్రీలు సమాజం, శ్రీకాళహస్తి స్త్రీలు సమాజం వారు నాలుగు లక్షలు రూపాయలు విలువైన సామాన్లను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భం గా ఎస్ ఏ ఎల్ సి రాయలచెరువు వరద బాధిత గ్రామాలు ప్రజలకు ధైర్యం చెబుతూ మరల మీ కుటుంబాలను ఆదుకుంటామని సంఘం నాయకులు చెప్పడం జరిగింది.

## డ్రైవర్స్ క్రమశిక్షణతో వాహనాలు నడపాలి

**– మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్**

**-నాయుడుపేట లో ప్రైవేటు పాఠశాల బస్సుల విస్తృత తనిఖీ**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రైవేట్ బస్సులు, ప్రైవేట్ స్కూల్లో కళాశాల బస్సులు నిబం ధనలను పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని సూళ్లూర ుపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ హెచ్చరికలు చేశారు. పట్టణంలోని శ్రీకాళహస్తి జాతీయ రహదారి, తదితర కూడలి ప్రాంతాల రహదారులపై వాహనాలను నిలిపి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని ఓ ప్రైవేటు కార్పొరేట్ ఉన్నత పాఠశాలకు చెందిన బస్సును నిలిపి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టారు. అయితే బస్సులో బస్సులో పరిమితికి మించి విద్యార్థులు ఉండడం, అత్యవసర ద్వారాలు తెలుసుకోవడం, అగ్నిమాపక నియంత్రణ పరికరాలు పనిచేయకపోవడానికి గుర్తిం చారు. అదేవిధంగా బస్సు కు వెనుక నెంబర్ ప్లేట్స్ సైతం లేకుండా తిరుగుతుండడానికి గుర్తించారు. రికార్డులు సైతం సక్రమంగా లేనట్లుగా అధికారుల పరిశీలనలో వెల్లడైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల, కాలేజీ విద్యార్థులను రవాణా చేసే వాహనాలు మంచి కండిషన్‌లో ఉండాలని, వాహనాల నిర్వాహణలో నియమనిబంధనలు పాటించాలని, స్థితిగతులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి, లోపాలు సవరించుకోవాలి అని ఆయన సూచించారు. విద్యాసంస్థలకు విద్యార్థులను రవాణా చేస్తున్నటువంటి బస్సులు, వ్యాన్లు, ఆటోలు, ఇతర రవాణ తరహా వాహనాలు ఏవైనా మంచి కండిషన్ లో ఉండాలని, వాటి నడిపే డ్రైవర్లు మంచి నైపుణ్యం కలిగి క్రమశిక్షణతో వాహనాలు నడపాలి అన్నారు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## దిత్వాతో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించండి

**-అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి ఎవ్వరు బయటకు రావద్దు**

**– చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాన్ ప్రభావంతో నవంబర్ 29, 30, డిసెంబర్ 1వ తేదీ వరకు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున చంద్రగిరి నియోజకవర్గ ప్రజలందరు అత్య వసరమైతే తప్ప ఎవ్వరు ఇంటి నుంచి బయ టకు రావద్దని నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సూచించారు. తిరుపతి నగరంతోపాటు చుట్టు ప్రక్కల మండలాల్లో దిత్వా తుఫాను ప్రభావం అధికంగా ఉంటుందని వాతావారణ శాఖ అధికారులు హెచ్చరించినందున ఆయా మండలాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని, గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజలకు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రయాణాలు చేయవద్దని, పంట పొలాల వద్దకు రాదని, విద్యుత్తు తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడ ఏ అవసరం వున్నా తనకు సమాచారం అందిస్తే తనవంతు సాయం చేయడానికి సిద్ధంగా ఉంటానన్నారు. ఇలాంటి విపత్తులు వచ్చినపుడు పంచాయతీ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, యువజన విభాగం, విద్యార్థి విభాగాలకు చెందిన యువత బాధ్యత తీసుకుని సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు.

# భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలి

**ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్, కమిషనర్ న్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో భవన నిర్మాణాలకు నగరపాలక సంస్థ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు సూచించారు. శనివారం ఉదయం నగరంలోని భూపాల్ హౌసింగ్ కాలనీ, కూరపాటి లేవుట్ తదితర ప్రాంతాల్లో అధికారులతో కలిసి కమిషనర్ పర్యటించారు. తమ ప్రాంతంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, పార్కు అభివృద్ధి చేయాలని స్థానికులు కోరారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న భవన నిర్మాణాలను పరిశీలించాలని, తప్పనిసరిగా అనుమతులు ఉండాలని తెలిపారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిగితే సంబందించిన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుక్కల లేకుండా చర్యలు చేపట్టాలని వెటర్నరీ



ఆఫీసర్‌ను ఆదేశించారు. భూపాల్ హౌసింగ్ కాలనీలో డ్రైనేజి కాలువల నిర్మాణానికి, పార్కు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మున్సిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈలు వెంకట ప్రసాద్, శిల్ప, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటులో ముందడుగు

**తిరుపతి ఎంపీ గురుమూర్తి లేఖతో నవోదయ విద్యాలయ సమితిలో కదలిక**


**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంట్ పరిధిలో జవహర్ నవోదయ విద్యాలయం అవసరం ఉందని గుర్తించిన ఎంపీ మద్దిల గురుమూర్తి ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇటీవల జవహర్ నవోదయ విద్యాలయ సమితికి లేఖ రాశారు. తిరుపతిలో ఐఐటీ, ఐజర్ వంటి జాతీయస్థాయి విద్యా సంస్థలు ఉన్నప్పటికీ, గ్రామీణ విద్యార్థులకు స్కూల్‌స్థాయిలో నాణ్యమైన విద్యా అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఎంపీ ఆ లేఖలో పేర్కొన్నారు. గ్రామీణ, పేదరికంలో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో నవోదయ విద్యాలయాలు ఎంతో కీలకమని ఎంపీ అధికారులకి వివరించారు. ఎంపీ చేసిన విజ్ఞప్తికి స్పందించిన నవోదయ విద్యాలయ సమితి, ప్రతి జిల్లాలో ఒక నవోదయ విద్యాలయం ఉండాలనే పథకం



ఉన్నప్పటికీ కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో ఇంకా ఈ పాఠశాల లేని విషయం గుర్తించింది. నవోదయ విద్యాలయం ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం తగిన స్థలాన్ని ఉచితంగా కేటాయించాల్సి ఉంటుందని, శాశ్వత భవనం నిర్మాణం అయ్యేవరకు తాత్కాలిక భవనాన్ని కూడా రాష్ట్రం అందించాల్సి ఉంటుందని నవోదయ విద్యాలయ సమితి స్పష్టం చేసింది. తిరుపతి జిల్లాను కూడా నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు పరిశీలన్లో భాగంగా పరిగణించనున్నట్లు కేంద్రం ఎంపీకి ఇచ్చిన లేఖలో పేర్కొంది. ఎంపీ గురుమూర్తి లేఖ అనంతరం సదరుశాఖలో కదలికల ప్రారంభమైంది. తిరుపతి జిల్లాలో నవోదయ విద్యాలయ ఏర్పాటు కోసం అనువైన స్థలం కేటాయించేందుకు పరిశీలన ప్రస్తుతం జరుగుతోంది. త్వరలోనే నవోదయ విద్యాలయం తిరుపతి జిల్లాలో జవహర్ నవోదయ ఏర్పాటు అవుతుందని ఎంపీ గురుమూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.

# తీవ్రవాయుగుండంగా మారనున్న "దిత్వా" తుఫాను

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తీవ్రవాయుగుండంగా మారనున్న దిత్వా' తుపాను, నైరుతి బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో 'దిత్వా' తుపాను ప్రస్తు తానికి ఇది కారైకాల్‌కి 220 కి.మీ, పుదుచ్చేరికి 330 కి.మీ, చెన్నైకి 430 కి.మీ దూరంలో కేంద్రీకృతం గడిచిన 6 గంటల్లో 7కి.మీ వేగంతో కదిలిన తుపాన్ రేపు తెల్లవారుజామునకు తీవ్ర వాయుగుండంగా మారుతుందని ఏపీ విపత్తుల నిర్వహణసంస్థ



విపత్తుల నిర్వహణ సంస్థ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం దీని ప్రభావంతో శనివారం చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిశాయి, బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం మంగళవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదు ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్‌జైన్, ఎండీ, విపత్తుల నిర్వహణసంస్థ తెలియజేశారు.

# దేశ పౌరులకు సాధికారత కల్పించడమే ఇన్ఫర్మేషన్ యాక్ట్- 2005 ముఖ్య ఉద్దేశ్యం

**డీఆర్‌ఓ కే మోహన్ కుమార్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశ పౌరులకు సాధికారత కల్పించడమే ఇన్ఫర్మేషన్ యాక్ట్-2005 ముఖ్య ఉద్దేశం అని డిఆర్‌ఓ కే.మోహన్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం మందిరం లో ఇన్ఫర్మేషన్ యాక్ట్-2005 అనే అంశంపై జిల్లా అధికారులతో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఆర్‌ఓ పాల్గొన్నారు. డిఆర్‌ఓ మాట్లాడుతూ దేశ ప్రజలకు వివిధ ప్రభుత్వ సంస్థల యంత్రాంగాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకుని హక్కు సమాచార హక్కు చట్టం కల్పించడం జరిగిందని తెలిపారు. సమాచార హక్కుకు సంబంధించిన నియమ నిబంధనలు విధివిధానాలను ఈ చట్టం నిర్దేశిస్తుంది. ఈ చట్టంలో 6 భాగములు 31 సెక్షన్లు కలవని తెలిపారు. అన్ని



ప్రభుత్వ కార్యాలయాలలో సహాయ ప్రజా న సమాచార అధికారి (ఏపీఐఓ) ప్రజా న సమాచార అధికారి (పిఐఓ), అపిలేట్ అధికారి పేర్లను ప్రతి కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే సమాచార హక్కు చట్టంకు సంబంధించి రిజిస్టర్‌లను నిర్వహించాలని తెలిపారు. పౌర సమాచార అధికారి నుండి నిర్ణీత సమయంలో సమాచారం అందని పౌరసమాచార అధికారి తీసుకున్న నిర్ణయంతో అసంతృప్తి చెందినవారు. ఈ కాల పరిమితి ముగింపు తర్వాత లేక నిర్ణయం అందిన 30 రోజులలో సదరు పౌర సమాచార అధికారికి సీనియర్ హెూదాలో ఉన్న అధికారికి మొదటి ఆపిల్ను సెక్షన్ 19(1) కింద అప్పీల్‌ను సమర్పించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, సమాచార హక్కు చట్టం 2005 చూస్తున్న అధికారులు పాల్గొన్నారు.



# దిత్వా తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

**నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన "దిత్వా" తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగర పాలక అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ చెప్పారు. శనివారం నగరపాలక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో మరో రెండు, మూడు రోజులు మోస్తారు నుంచి భారీ



వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో నగరపాలక పరిధిలో ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, నీవా నదిలో నీటి మట్టాన్ని అంచనా వేస్తూ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్‌టీం అందుబాటులో ఉండాలని, అత్యవసర సమయంలో వేగంగా స్పందించి ప్రజలకు అందుబాటులోకి రావాలన్నారు. నగరంలో ఎక్కడా వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ఫిర్యాదుల కోసం నగర పాలక కార్యాలయంలో 9849907885 నెంబరు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు.


# చిరుత సంచరిస్తున్నా బాధ్యతలేదా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ, వెటర్నరీ, వేదిక్‌వర్సిటీలల్లో చిరుత సంచరిస్తున్నా అధికారులు తూతూ మంత్రంగా బోన్లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు. గతరాత్రి సైతం వేదిక్‌వర్సిటీ నుంచి ఎస్వీయూ స్టాఫ్ క్వార్టర్స్, వెటర్నరీ వర్సిటీ పరిసర ప్రాంతాలల్లోనూ రెండు చిరుతలు సంచరించాయని విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పెద్దఎత్తున అధికారులకు ఫిర్యాదు చేశారు. కానీ ఆయా వర్సిటీ అధికారులు ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం అందించి చేతులు దులుపుకున్నారు. దీంతో యూనివర్సిటీలల్లోని విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. వరుసగా ప్రతినిత్యం వర్సిటీలలో చిరుతలు సంచరిస్తున్నా ఇటు వర్సిటీ అధికారులు అటు ఫారెస్ట్ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడంపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పులులు సంచారంపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

దిత్వా తుఫాన్ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాను, ప్రజలకు అందుబాటులో ఉంటానని చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని తెలిపారు. నియోజకవర్గ ప్రభుత్వ యంత్రాంగం 24/7 ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో తిరుపతి జిల్లాలో నవంబర్ 29, 30 మరియు డిసెంబర్ 1వ తేదీలలో గాలులతో కూడిన భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. అధికారులు ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని



అధికారులను ఆదేశించారు. అవసరమైతే తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడ తాగునీరు, ఆహారం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. దిత్వా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున చెరువులు, వాగులు ప్రక్కన ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తీర ప్రాంత గ్రామాల్లో పోలీస్, రెవెన్యూ, ఫిషరీస్ శాఖల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల ప్రాణభద్రత దృష్ట్యా నియోజకవర్గంలోని జలపాతాలు, వాగులు, నదీ ప్రాంతాలు, ప్రమాదకర పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

# పరకామణి చోరీ విచారణ..తుది దశకు

(మొదటిపేజీ తరువాయి)

నడిపిస్తున్న దుష్టచతుష్టయం పాత్ర మొదలైందన్నారు. ఎప్పుడైతే ఇలాంటి చోరీలు జరుగుతాయో వాటిపై 409 సెక్షన్లు నమోదు చేస్తారు. అలాకాకుండా బెయిల్ వచ్చేందుకు వీలుగా అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడైన వన్ టౌన్ సిఐ జగన్మోహన్ రెడ్డి ద్వారా బెయిల్ వచ్చేందుకు,కేసును రాజీ చేసుకునేందుకు వీలుగా ఉన్న 379,381 సెక్షన్లను నమోదు చేశారన్నారు. తరువాత టిటిడిబోర్డు రెజల్యూషన్ 159 ప్రకారం చోరీ చేసిన రవికుమార్, అతని భార్యపై ఉన్న ఆస్తులలో 14కోట్ల,43లక్షల, 22వేల రూపాయల విలువగల ఆస్తులను టీటీడీకి గిఫ్ట్‌డీడ్‌గా రాయించారన్నారు. దీనిని చైర్మన్‌గా ఉన్న సుబ్బారెడ్డి జూన్ 19, 2023న అంగీకరించడం జరిగిందన్నారు. అయితే దానికి ముందే మే 12వ తేదీ గిఫ్ట్‌డీడ్‌కు చెందిన ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవడం విచిత్రంగా ఉందన్నారు. ఏప్రిల్ 29వ తేదీ పరకామణిలో




చోరీ జరిగితే.. రెండు వారాల లోపు బోర్డు అనుమతి లేకుండానే ఆస్తులు రాయించుకున్నారని మండిపడ్డారు. టిటిడికి సంబంధించి ఎటువంటి ఆస్తినైనా గిఫ్ట్ డీడ్‌గా ఇవ్వాలనుకుంటే దానికి కొన్ని నిబంధనలు ఉన్నాయన్నారు. అవి ఏంటంటే జీవో ఎంఎస్ నెంబర్ 311/1990 ప్రకారం ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. రూల్ నెంబర్ 159 ప్రకారం టిటిడికి మనమిచ్చే గిఫ్ట్ డిడ్ సమాచారాన్ని 30 రోజుల్లోపు పత్రికాముఖంగా ప్రజలకు తెలియచేయాలన్నారు. టీటీడీలో ఎస్టేట్‌కమిటీ అని కొందరు బోర్డుసభ్యులతో ఉంటుందని, వారి పని ఏంటంటే గిఫ్ట్‌డీడ్‌గా వచ్చిన ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించడం వారి విధి అన్నారు. అప్పటి ఎస్టేట్ అధికారిగా ఉన్న బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ పెదిరెడ్డి రామచంద్రారెడ్డి, భూముల కరుణాకర్ రెడ్డిలకు అత్యంత సన్నిహితుడు అన్నారు. తన సొంత మనిషిని ఎస్టేట్ కమిటీలో పెట్టి అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేయించారని ధ్వజమెత్తారు. మే 18, 2023న ఎలాంటి రిసల్యూషన్ లేకుండా ఒక దొంగ రవికుమార్ నుండి ఆస్తులను ఈ గజదొంగలు టీటీడీకి రాయించుకున్నారని చీత్కరించారు. ఈ విషయంపై సిఐడి అధికారులు విచారణకు పిలిస్తే వెళ్లిన సుబ్బారెడ్డి కానీ ధర్మారెడ్డి కానీ కరుణాకర్‌రెడ్డి కానీ మాకు ఏమీ తెలియదు అని నంగనాచి కబుర్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2023 జూన్ 19వ తేదీన జరిగిన బోర్డు సమావేశంలో ఈ దుష్ట చతుష్టయం మొత్తం ఉన్నప్పుడు మాకు సంబంధం లేదని కరుణాకర్ రెడ్డి ఎలా చెబుతాడని ప్రశ్నించారు. 2004కు ముందు కరుణాకర్‌రెడ్డికి చిన్నచిన్న స్థలాలు రెండు ఉన్నాయని, 2004లో తుడా చైర్మన్‌గా, బోర్డు సభ్యుడిగా, అనంతరం టిటిడి చైర్మన్‌గా పనిచేసిన సమయంలో వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో కరుణాకర్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తిరుమల స్వామివారి సొమ్మును కాజేసి నేడు తన పేరుపై కుమారుడిపై భార్య పేరుపై వందలాది కోట్ల ఆస్తుల రిజిస్ట్రేషన్ల తాలూకు పత్రాలను మీడియాకు చూపించారు. పరకామణి చోరీ విషయంలో ఫిర్యాదు చేసిన అప్పటి ఏవిఎస్ఓ సతీష్ కుమార్ మొదటిసారి విచారణకు వచ్చారు. రెండవసారి విచారణకు రమణగానే అతను బయలుదేరి వచ్చే క్రమంలో హత్య గావింపబడడం బాధాకరమన్నారు. అతను విచారణకు వస్తే పరకామణి విషయంలో వినకుండా నడిపించిన ఈ దుష్ట చతుష్టయం బండారం బయట పడుతుందనే భయంతో సతీష్ కుమార్‌ను హత్య చేయించి ఉంటారన్నారు. సిఐడి విచారణ చివరి దశకు వచ్చిందని, ఈ కేసులో ఎవరు తప్పించుకోలేరని, వీరందరూ జైలుకెల్లక తప్పదని పునరుద్ఘాటించారు. సమావేశంలో తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మ, టిడిపి నగర అధ్యక్షుడు వట్టికుంట శంకర్ నారాయణ, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సమస్యలపై తక్షణమే పరిష్కారం చూపాలి :కలెక్టర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యల పట్ల స్వయంగా తనిఖీ చేసి తక్షణమే పరిష్కారం చూపుతూ నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్‌పర్సన్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు కమిటీ చైర్మన్ దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, ఎస్పీ సుబ్బరాయుడు, డిఆర్ఓ నరసింహులు, సత్యవేడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు ఆది మూలం, నెలవల విజయశ్రీ, ఎమ్మెల్సీ బల్లికళ్యాణ చక్రవర్తిలతో కలిసి సమావేశం జరిగింది. చిత్తూరు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ ప్రధానంగా దీర్ఘకాలిక సమస్యకు తక్షణమే పరిష్కారమార్గాలను చూపడంతో పాటుఅధికారులు చిత్తశుద్ధితో తమకర్తవ్యాన్ని నిర్వర్తించి, పేదలకు అండగా ఉండాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు గృహాలు మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి గృహాలను మంజూరు చేయాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ వారినీ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఆయా శాఖల సమాధానాలను పరిశీలించిన అనంతరం, జాప్యం జరిగిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల ఇళ్లకు సంబంధించి పట్టాలు మంజూరు, భూ సమస్యలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనం నిర్మాణం వంటి సమస్యలపై కమిటీ సభ్యులు విన్నవించుకోగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయింపు విషయంలో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీల సమస్యలపై పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీల అట్రాసిటీ తదితర కేసులనుజాప్యం లేకుండా సంబంధిత అధికారులు సీరియస్‌గా తీసుకొని పరిష్కరించేలా చూడాలన్నారు. సత్యవేడు ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలోని పలు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలపై వివరిస్తూ త్వరితగతన సమస్యల పరిష్కారానికి సంబంధిత డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ చెందిన భూములు, ఇళ్ల పట్టాలు వంటి సమస్యలపై వివరిస్తూ అందరికీ న్యాయం జరిగేలా పరిష్కారం చూపాలని తెలిపారు. ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీకు సంబంధించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం స్థల సేకరణకు పనులను పూర్తి చేయాలన్నారు. ప్రధానమంత్రి ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, డీఎస్పీలు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, డీవీఎంసి సభ్యులు, జిల్లా అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దిత్వా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 1వ తేదీ వరకు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు, గాలులు తలెత్తే అవకాశాలు ఉన్న నేపథ్యంలో జిల్లాప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం తుఫాన్‌పై ఓ ప్రకటన విడుదల చేశారు. నవంబర్ 30, డిసెంబర్ ఒకటో తేదీన జిల్లాలో భారీర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. తుపాన్ కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో



నివసించే ప్రజలు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే తాత్కాలిక పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి తాగునీరు, ఆహారం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రామాల్లో పోలీసులు, రెవెన్యూ, కలిసి విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. అలాగే, జలపాతాలు, వాగులు, కాలువలు, ప్రమాదకర పర్యాటక ప్రదేశాలను తాత్కాలికంగా మూసివేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. విద్యుత్ శాఖ అవసరమైన స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, వైర్లు, జనరేటర్లను ముందుగానే సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రత్యేక బృందాలు పనిచేయాలన్నారు. వ్యవసాయ, పశు సంవర్ధక, పంచాయతీ రాజ్, మున్సిపల్, శాఖలతో పాటు అన్ని లైన్ డిపార్ట్మెంట్లు 24/7 అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.తుపాన్ సమయంలో వైద్య శాఖ అత్యవసర వైద్య సిబ్బంది. అంబులెన్సు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని, పశువుల కోసం కూడా తగిన వైద్య సాయం అందుబాటులో ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో వరద పరిస్థితులు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు జిల్లా కంట్రోల్ రూమ్కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకి 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో బలమైనవీదురు గాలులు వీస్తాయని తెలిపారు.

# మాదకద్రవ్య నేరాలను పూర్తిగా నిర్మూలించే దిశగా జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రజా శాంతిభద్రతకు భంగం కలిగించే, పునరా వృత నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం. డ్రగ్స్ క్రైమ్ ఫ్రీ తిరుపతి జిల్లాను లక్ష్యంగా పెట్టుకుని అన్ని విభాగాలు సమన్వయంగా పని చేస్తున్నాయి. మాదకద్రవ్య నేరాలకు పాల్పడే వారిని ముందుగానే గుర్తించి, పిడి యాక్ట్ వంటి కఠిన చట్టాలను ఖచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాపోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశి స్తూ నేరచరిత్ర గల వ్యక్తులపై నిరంతర నిఘా కొన సాగించి డ్రగ్స్/గంజాయి సంబంధిత సమాచారంపై వెంటనే స్పందించాలని, మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే దిశగా కట్టుదిట్టమైన నియంత్రణ చర్య లు చేపట్టాలని సూచనలు జారీ చేశారు. ఇటీవల కాలంలో తిరుపతి జిల్లాలో పదేపదే డ్రగ్స్/గంజాయి నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపైన తిరుచానూరు, శ్రీకాళహస్తి టౌన్, తడ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు చేసిన కేసులు పరిశీలించి, నిందితులపై పిఐటిఎన్ డిపిఎస్, పిడి యాక్ట్ అమలు చేశారు. ప్రజలకు డ్రగ్స్, గంజాయి విక్రయం లేదా రవాణా ను గమనించిన పక్షంలో వెంటనే జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 112కు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.

**ప్రభుత్వం పిఐటిఎన్‌డిపిఎస్ కింద ఆమోదించిన నిందితుల వివరాలు...** కరణి సాయి కుమార్, స్పార్కిల్ సాయి, ఇతనిపై 4 కేసులలో నేరస్తుడు. చెరుకుర్తి వంశీ, ఇతనిపై 2 కేసులలో నేరస్తుడు. పైపూరి వేణు గోపాల్, ఇతను 2 కేసులలో నేరస్తుడు. పి.పరందాము, పిపరం దామయ్య. ఇతను 7 కేసులలో నేరస్తుడు. సాడు హరి, ఇతను మొత్తం 13 కేసులలో నేరస్తుడు. నల్లా మురళి, నక్కా మురళి. ఇతను మొత్తం 6 కేసులలో నేరస్తుడు. వీరిపై శ్రీకాళహస్తి, టౌన్, తడ, శ్రీసిటి, వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. ఈ కార్యక్రమంలో రవిమనోహరచారి అదనపు ఎస్పీ శాంతి భద్రతలు, డిఏపిలు కే.ఎన్. మూర్తి కాళహస్తి, జి.చెంచుబాబు నాయుడు పేట, సిఐ సునీల్‌కుమార్ తిరుచానురు పాల్గొన్నారు.





# కెరీర్ కాంటెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ, ఇస్కాన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహించనున్న నేషనల్ స్కిల్ కాంటెంట్ – 2026 పోస్టర్ ను ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు తమ ఛాంబర్లో ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడానికి, వారిలో ఒత్తిడిని తగ్గించేందుకు ఇస్కాన్ ప్రతినిధులు త్వరలో నిర్వహించనున్న కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ అధ్యక్షులు రేవతి రమణ దాస్ ప్రభుజీ మాట్లాడుతూ ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు భారీ నగదు బహుమతులు, అయోధ్య, కాశీ యాత్ర వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య సి. హెచ్.అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతినాయుడు, ఇస్కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రీడలో మానసిక ఉల్లాసానికి దోహదం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ వెంకటరత్నం అన్నారు. రాష్ట్రీయ సేవా సమితి మహిళా పొదుపు సంఘాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతి ఏడాది క్రీడలు నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా శనివారం టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీపద్మావతి బాలికోన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాస్ సిబ్బంది నిత్యం కార్యక్రమాలలో పాల్గొని బలహీన వర్గాల వారి గ్రామాలలో నిస్వార్ధంగా సేవలందిస్తున్నారని కొనియాడారు. సిబ్బంది పాత్ర చాలా గొప్పదని అందులో ప్రత్యేక క్రీడలు నిర్వహించడం వల్ల వారిలో మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దృఢత్వం కూడా పెరుగుతుందన్నారు. ఇందులో పాల్గొన్న 250 మంది మహిళలకు టగ్ ఆఫ్ వార్, త్రోబాల్, డార్జ్ బాల్, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, కబడ్డీ వంటి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, రాస్ సంయుక్త కార్యదర్శి మమత, డైరెక్టర్ నాగరాజు, అధికారులు బాలాజీరెడ్డి, రవి, వెంకటేష్, వాణి, వనజ, భార్గవి, నాగేశ్వర్, కరుణాకర్ పాల్గొన్నారు.



## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చిత్తూరు డిఐఈఓ రఘుపతి నాయుడు విచ్చేసి శనివారం నిర్వహించిన ఈగల్ క్లబ్ ద్వారా చేపట్టిన మత్తు పదార్థాలు, స్మోకింగ్, మద్యపానం వలన కలిగే నష్టాలను విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని వారి యొక్క మంచి భవిష్యత్తుకు, కుటుంబానికి మంచి పేరు తెచ్చే విధంగా ఉండి దేశ అభివృద్ధిలో నేను సైతం అనే నినాదంతో ముందుకు పోవాలని అన్నారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఫిబ్రవరి లో జరిగే పబ్లిక్ పరీక్షల ఫలితాల కోరకు ఈ సంవత్సరం 50 రోజుల సంకల్పం -2026 కార్యక్రమాన్ని సద్వినియెగం చేసుకోమని, విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లితండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకు రావలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు క్రీడల్లోనూ రాణించాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు క్రీడల్లోనూ రాణించాలని వెదురుకుప్పం ఎంఈఓ దామోదరం పిలుపునిచ్చారు. శనివారం వెదురుకుప్పం క్రీడా మైదానంలో మండల స్థాయి ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయుని లకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించడంతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెంపొందించుకోవచ్చునన్నారు. మండల స్థాయి ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు, ఉపాధ్యాయరాలులకు త్రో బాల్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల స్థాయి ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ఆడ పిల్లలను మగవారితో సమానంగా చదివించాలి



**ఓజిలి, మేజర్ న్యూస్:** సమాజంలో ఆడపిల్లల అభ్యున్నత కోసం ప్రతి ఒక్కరు బాగా చదువుకునేలా ప్రోత్సహించాలని ఆడపిల్లలను సంరక్షించడం అందరి బాధ్యత అని కురుగొండ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి. శ్రీనివాసులు పేర్కొన్నారు. బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూబాలికలందరు చదువుకునేందుకు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. నేటి సాంకేతిక పరిజ్ఞాన యుగంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తున్నట్లు తెలిపారు. చదువుల్లో కూడా ఆడపిల్లలే ముందంజలో ఉంటున్నట్లు వెల్లడించారు. అందుకే కుటుంబంలో ఆడపిల్ల జన్మిస్తే అదృష్టంగా భావించాలన్నారు. బాలల హక్కులు, బాల్య వివాహాలు, ఫోక్సో చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆడపిల్లలను చదివిస్తే.. కుటుంబమంతటికీ ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. కుటుంబంలో మగపిల్లలతో పాటు ఆడబిడ్డలను సమానంగా చూడాలని, అన్నింటిలోనూ ప్రోత్సహించాలని తెలిపారు. అనంతం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించివిజేతలకు పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. మునిరాజా, కె.రాజేశ్వరి, బి. అనూష, కె.సుహాసిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగాసన పోటీలలో సత్తా చాటిన దీపిక

**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి యోగాసన పోటీలలో యర్రావారి పాలెం మండలం, కోటకాడపల్లి కి చెందిన బత్తి దీపిక తన సత్తా చాటింది. 69 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ యోగాసన స్పోర్ట్స్ చాంపియన్ షిప్ అండర్ 14, అండర్ 17, అండర్ 19 బాల బాలికల యోగాసన పోటీలు బాపట్ల, పంగలూరు మండలంలో నిర్వహించారు. ఈ పోటీలలో మారుమూల ప్రాంతమైన యర్రావారి పాలెం మండలం, కోటకాడ పల్లికి చెందిన బత్తి దీపిక అండర్ 19 బాలికల విభాగంలో ట్రెడిషనల్ యోగాసన పోటీల్లో రెండవ స్థానంలో నిలిచి కాంస్య పతకం, మెడల్ సాధించింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్ సెక్రటరీలు, అధ్యక్షులు ప్రత్యేకంగా అభినందించారు.



# తిరుపతిని క్రీడా హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

### - క్రీడలకు స్థలం కేటాయించడంపై జిల్లా కలెక్టర్ కు శాప్ చైర్మన్ రవి నాయుడు కృతజ్ఞతలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతిని క్రీడా హబ్ గా ఏర్పాటు చేసేందుకు సీఎం కృషి చేస్తున్నారని శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా దామినేడు దగ్గర 28 ఎకరాల భూమిని స్పోర్ట్స్ సిటీ కేటాయించారన్నారు. స్థలం కేటాయించడంపై శనివారం శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ తో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు కలిసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలో జాతీయ స్థాయి క్రీడా మౌలిక వసతుల ఏర్పాటు చేసేందుకు కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుపతిని క్రీడా హబ్ గా అభివృద్ధి చేయాలని అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారని తెలిపారు. ఈ నేపథ్యంలో నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఆమోదం లభించిందన్నారు. తిరుపతిని క్రీడా హబ్‌గా మార్చేందుకు జిల్లా కలెక్టర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో దక్షిణ భారతదేశానికి తిరుపతి ప్రముఖ క్రీడా కేంద్రంగా అవతరించనుంది" అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ డి.ఎస్.డి.ఓ, కోచులు ఉన్నారు.



## ప్రతిభను ప్రోత్సాహానికి వర్సిటీ కృషి : విసి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యార్థులలోని సృజనాత్మ శక్తిని వెలికి తీసి వారిలోని ప్రతిభను గుర్తించేందుకు వర్సిటీ కృషి చేస్తుందని వీసీ టాటా నర్సింగరావు తెలిపారు. ఎస్వీయూ సెనేట్ హాల్లో శనివారం స్టూడెంట్ వెల్ఫేర్, కల్చర్ విభాగం ఆధ్వర్యంలో అన్వేషణ్ - 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించి విద్యార్థులకు పలు అంశాలపై పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీ ముఖ్యఅతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితంలో విద్యార్థి దశ కీలకమని, విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వెలికితీయడం కోసమే అన్వేషణ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఫార్మసీ, ఇంజనీరింగ్, హెల్త్ సైన్స్, న్యూట్రిషన్ రంగాల్లో వివిధ కళాశాలల విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి వివిధ పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ సీహెచ్ అప్పారావు, డీన్లు ఆచార్య మురళీధర్, ఆచార్య నరసింహ, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## గొల్లవాని గుంటలో శాప్ చైర్మన్ పర్యటన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి గొల్లవాని గుంటలో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం, పలు క్రీడా ప్రాంగణాలు పురోగతిని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని ఆరా తీసిన ఆయన పనులను మరింత వేగవంతం చేసి, నిర్దిష్ట గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. త్వరితగతిన ఈ వసతులు క్రీడాకారులకు అందుబాటులోకి రావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గంగమ్మ ఆలయ చైర్మన్ నైనర్ మహేష్ యాదవ్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీధర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ శశిధర్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరిమాని గంగమ్మ హుండీ ఆదాయం రూ.1.18 లక్షలు

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆరిమాకుల పల్లెలో వెలసిన ఆరిమాని గంగమ్మ ఆలయం నందు శనివారం అమ్మవారి ఉండి లెక్కింపు ఆలయ ఈవో వెంకట్ రాయల్ పర్యవేక్షణలో ఉండి లెక్కించారు. హుండీ ద్వారా రూ.1,18,673 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ మొత్తాన్ని ఆలయ అభివృద్ధికి ఉప యోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకటాచలపతి అయ్యంగార్ కమిటీ సభ్యులు హిమాచలపతి రెడ్డి, వెంకట్రామయ్య, సిద్దయ్య శెట్టి పైనేని మురళి జ్యోతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారులు చాపల వేటకు వెళ్ళవద్దు



**తడ మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో దిత్వా తుఫాన్ ప్రభావం ఉండడంతో మత్స్యకారులు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదని సూళ్లూరుపేట ఆర్డిఓ ఇ. కిరణ్మయి హెచ్చరించారు. సూళ్లూరుపేట డివిజన్ పరిధిలో తుఫాన్ ప్రభావం అధికంగా ఉండడం వల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా నది,చెరువుల పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో సూచించారు. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసిల్దారులు తుఫాన్ ప్రభావాన్ని ప్రజలకు తెలియజేయవలసిందిగా ఆదేశించారు. శనివారం నుండి ఒకటవ తేదీ వరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలని తాసిల్దార్ శరత్ బాబుకు సూచనలు ఇచ్చారు. ముంపు ప్రాంతాల గ్రామాలలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ ప్రభావానికి అనుగుణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు.

## తిరుపతి ఏపీఎన్జీవో నూతన కార్యవర్గంకి అభినందనలు

### -తిరుపతి జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఏపీ ఎన్జీవో తిరుపతి శాఖ ఎన్నికలు శనివారం కోలాహలంగా జరిగాయి. అధ్యక్షులు, ఎం శ్రీనివాసులు, కార్యదర్శి, బి. లలిత్ కుమార్. కోశాధికారి, పి. చెన్నకేశవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు అందరికీఅభినందనలు తెలియజేశారు. ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ఎన్జీవో సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఐక్యతగా సభ్యులందరూ నూతన కార్యవర్గానికి ఏకగ్రీవంగా మద్దతు తెలపడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ ఐక్యతతోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం జరుగుతుందని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, కార్యదర్శిగా డివి రమణ బాధ్యత చేపట్టిన్నప్పటినుంచి ఉద్యోగులకు రావలసిన సుమారు 15వేల కోట్ల రూపాయల వరకు బకాయిలను సాధించి పెట్టారని, హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కార దిశగా ముందుకు వెళుతున్నారని, వీరి ఆధ్వర్యంలో రావలసిన డిఏలు, పిఆర్సి ని సాధిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.



## సిద్ధార్థలో దేవగుడి చిత్రం ట్రైలర్ విడుదల




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గొల్లపల్లిలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో దేవగుడి చిత్రం ట్రైలర్ ను శనివారం ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆ చిత్రం హీరో అభినవ్ శౌర్య, హీరోయిన్ అనుశ్రీ, చిత్ర నిర్మాత, దర్శకుడు బెల్లం రామకృష్ణారెడ్డి, సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత ఆనంద్ రెడ్డి పాల్గొని విద్యార్థుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో అభినవ శౌర్య మాట్లాడుతూ హీరో కావాలని 12 ఏళ్లుగా కష్టపడ్డానని, డిసెంబర్ 19న విడుదలయ్యి దేవగుడి చిత్రన్ని ప్రేక్షక దేవుళ్ళు ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఇంజనీరింగ్ విద్యార్థుల కేరింతల నడుమ హీరోయిన్ అనుశ్రీ సినిమాలో కొన్ని డైలాగులు చెప్పారు. దర్శక, నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 19 విడుదల కానుందని, ఈ చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా విడుదలకు రెండు రోజుల ముందు గానే తిరుపతిలో ప్రివ్యూ షో వేస్తున్నట్లు ప్రకటించారు. సినిమాలో ఓ పాటకు హీరో, హీరోయిన్లు స్టెప్పులు వేసి అలరించారు.

## ఏపీ వీఆర్వోల అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా గూడాల చంగల్ రాయలు



**తిరుపతి రెవెన్యూ ,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అనుమతి మేరకు కలెక్టర్ ఆఫీస్ లో సమావేశం జరిగింది. తిరుపతి ఏపీ వీఆర్వో అసోసియేషన్ ఏపీ జాయింట్ సెక్రరీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రస్తుతంతిరుపతి జిల్లా అర్బన్ విఆర్ఓ, తిరుపతి డివిజన్ ప్రెసిడెంట్ ఉండటం విశేషం. ఆయన సేవలను గుర్తించి మరింత బాధ్యతను అప్పగించిన అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వీఆర్వో సమస్యలను ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ పదవి రావడానికి సహకరించిన అసోసియేషన్ నాయకులకు, సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోజ్. హేమంత్. గూడూరు డివిజన్ అధ్యక్షులు రమణయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు బాలాజీ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల పరిశీలన



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలలోని 121 పెద్దూరు రైతు సోమరాంరెడ్డి పొలంలో శనివారం పలు ప్రకృతి వ్యవసాయ పంట పొలాలని ఆర్‌వైఎస్ఎస్-ఏపీసిఎన్ఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.నీరజ ఐ.ఎఫ్.ఎస్, రిటైర్డ్ సందర్శించి రైతులతో ప్రస్తుత ప్రకృతిసాగు పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రకృతి సాగు చేస్తున్న రైతులను కలిసి ప్రకృతిసాగుపై రైతులు అవగాహన కలిగివుండాలని, ప్రకృతిసాగు శిక్షణ ఇవ్వడానికి ఆర్.వై.ఎస్.ఎస్ సిబ్బంది సిద్ధంగా వున్నారని తెలిపారు. ప్రకృతిసాగు ఉత్పత్తుల వినియోగం పెరగాలని అది సాగుతోనే సాధ్యం అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అదేశాను సారం ప్రకృతి సేద్యాన్ని అధికారులు ఎక్కువగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం అమ్మ తవల్లి, కుప్పం నోడల్ ఆఫీసర్ బాజీబాబు, ఆర్.వై.ఎస్.ఎస్ సిబ్బంది, 121 పెద్దూరు రైతులు సోమరాంరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి హృదయాన్ని కదిలించే చిత్రం స్కూల్ లైఫ్



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరి జీవన పయనంలో పాఠశాల జీవితం ఒక అద్భుతమైనదని, పాఠశాలలో జీవితాలను ఆవిష్కరిస్తూ అద్భుత రీతిలో రూపొందించిన స్కూల్ లైఫ్ చిత్రం కదిరిస్తుందని ప్రతి హృదయాన్ని కదిలిస్తూ స్కూల్ జ్ఞాపకాలను జ్ఞప్తికి తెస్తుందని చిత్రం నటుడు నరేష్ జిట్ల తెలిపారు. ఈనెల 28న విడుదలైన స్కూల్ లైఫ్ చిత్రం నేపథ్యంలో చిత్రం యూనిట్ శనివారం తిరుపతిలోని మినీ ప్రతాప్‌లో ప్రేక్షకులతో కలిసి చిత్ర యూనిట్ సభ్యులు తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా చిత్రాన్ని తిలకించే రీతిలో ఈ సినిమా ఉంటుందని, ప్రతి ఒక్కరి జీవితంలో ఉండే స్కూల్ లైఫ్ ను నెమరు వేయించే చక్కటి కథ అంశంతో పులివెందుల మహేష్ అందించిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులందరూ తిలకించి ఆదరించాలని ఆదరించాలని కోరారు. ఈ చిత్రంలో నటించిన నటులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ డైరెక్టర్ శాన్వి సూర్య, నటుడు జయకృష్ణ పాల్గొన్నారు.

## రైతన్నా మీ కోసంకు విశేష స్పందన



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నూలు కుంట గ్రామ పంచాయతీలో శనివారం ఏర్పాటు చేసిన 'రైతన్నా మీకోసం'కు రైతుల నుంచి విశేష స్పందన లభించిందని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ గురించి ప్రతి రైతు ఇంటికి వెళ్లి వివరించారు. గ్రామంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. వారు మాట్లాడుతూ రైతులు లాభాసాటి పంటలు సాగుచేసి, ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాంబశివం, కడ సభ్యులు రామచంద్ర, సింగల్ విండో చైర్మన్ కృష్ణమూర్తి,,క్లస్టర్ ఇంచార్జి హైదర్ వల్లీ , కానీ ఒక వినాయక దేవస్థానం డైరెక్టర్ వసంతమ్మ, ఏఎంసీ డైరెక్టర్ సుబ్బు గౌడ్,మండల వ్యవసాయ అధికారి ఫయాజ్, సెరికల్చర్ ఎ డి మోహన్ బాబు,వెటర్నరీ అధికారి,రవిశంకర్, కో క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయత్రి, పంచాయతీ పార్టీ అధ్యక్షులు బాధుష, మురగేష్,,పైపాళ్యం యూనిట్ ఇంచార్జి ,వల్లెప్ప,అక్మల్,ప్రజాలు మరియు రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి

- ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమంత్రి లక్ష్యం
- ఈ ప్రాంతానికి హంద్రీనీవా నీటిని తీసుకొని వస్తా
- ఎమ్మెల్యే పులివర్తి నాని





**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రైతులకు లాభసాటి వ్యవసాయం, వారి జీవన ప్రమాణాలు పెరిగేలా గిట్టుబాటు ధరలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ఈ ప్రాంతంలో హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులను అనుసంధానం చేస్తూ రైతులకు సాగునీరు అందించడానికి ప్రయత్నిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు మండలంలోని రామిరెడ్డిపల్లి గ్రామంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల విశ్వాసానికి తగినట్టుగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సుపరిపాలన అందించడమే లక్ష్యమన్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్వర్ణ నారావారిపల్లి దిశగా స్వర్ణ చంద్రగిరి మార్పు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్ బాబుకు వినతిపత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి యని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని రంగాలను సర్వ నాశనం చేసిందని విమర్శలు చేశారు.కూటమి ప్రభుత్వం రైతులసంక్షేమం కోరే ప్రభుత్వమని ఎమ్మెల్యే నాని చెప్పారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం అందేలా చూస్తున్నామని,మండలంలోని 4504 మంది రైతులకు సుమారు 2కోట్ల 25 లక్షల రూపాయలు పంచాయతీలో 378 మందికి 26లక్షల 46 వేల రూపాయలు లబ్ధిపొందినట్లు రైతులకు ఎమ్మెల్యే వివరించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో రైతులకు వీలైనన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఎవరైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రసా బసాగా మున్సిపల్ బడ్జెట్ సమావేశం



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు పురపాలక సంఘం సంబంధించి శనివారం ఉదయం 11 గంటలకు బడ్జెట్ సమావేశం, 12 గంటలకు సాధారణ సమావేశం పలమనేరు మున్సిపల్ చైర్మన్ చాముండేశ్వరి అధ్యక్షతన పలమనేరు పురపాలక సంఘం నందు నీలం సంజీవరెడ్డి కౌన్సిల్ హాల్ లో సమావేశం నిర్వహించడం జరిగింది. పురపాలక సంఘం బడ్జెట్ నందు79,795,500 ఇంత వ్యయం అవుతుందని కౌన్సిల్ హాల్ లో తెలపగా అందుకు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. కౌన్సిల్ హాల్ నందు కొద్దిసేపు టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య రసా బస గా సమావేశం ముగిసింది. 12 గంటలకు సాధారణ సమావేశం నిర్వహించగా ఇందులో ఆక్రమణలు తొలగించాలని కౌన్సిలర్ నాగరాజ్ అధికారులను నిలదీశారు. అందుకు దీటుగా కౌన్సిలర్ బిఆర్సి కుమార్ పట్టణంలో ఉన్న ఆక్రమణలు మొత్తం తొలగించాలని అధికారులను కోరారు. విద్యానగర్ పాఠశాల వద్ద నిర్మిస్తున్న భవనానికి ప్లాన్ అనుమతులు ఎలా ఇచ్చారని అధికారులను నిలదీశారు. అనంతరం కౌన్సిలర్ మురళీకృష్ణ మాట్లాడుతూ మదనపల్లి రోడ్ నందు రేకుల షెడ్ లో టిఫన్ అంగిడిని ఎలా తొలగిస్తారని అధికారులను నిలదీశారు. అదేవిధంగా దండపల్లి రోడ్ లో అనుమతి లేని పట్టాలో నిర్మించుకున్న దానిని కూడా తొలగించాలని తెలిపారు. అక్కడ వినాయక గుడి కి ఆ స్థలాన్ని ఇవ్వాలని అధికారులను కోరారు. సాధారణ సమావేశం అజెండాలో 15 అంశాలకు కూడా ఆమోదం తెలిపారు.

## రైతుల అవగాహన సదస్సు



**రేణిగుంట, మేజర్‌న్యూస్ :** రాష్ట్రీయ సేవా సమితి వారు, ఇండియన్ పొటాష్ లిమిటెడ్ సంస్థ వారి ఆర్థిక సహకారంతో మండలంలోని అత్తూరు గ్రామంలో ఇండియన్ పొటాష్ లిమిటెడ్ కార్యాలయంలో రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ.పి.ఎల్ మేనేజర్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పశు పోషణ పైన ఆధారపడిన రైతులకు అధిక పాల దిగుబడి వచ్చేలా ఉత్పత్తులను, తక్కువ ధరలో నాణ్యమైన దానాలను ఐ.పి.ఎల్ సంస్థ వారు అందిస్తున్నారని ప్రతి రైతు వీటిని సద్వినియోగపరుచుకోవాలని, భవిష్యత్తులో రాస్ సంస్థతో కలిసి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. రాస్ బాలాజీ బాల వికాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా రాస్ సంస్థ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని అందులో భాగంగా ఐ.పి.ఎల్ లాంటి సంస్థతో కలిసి రేణిగుంట మండలంలో సమగ్ర వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలు, రైతులకు సేవలు అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరికీ జింక్, కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా భూసార పరీక్షలు చేసుకున్న రైతులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.పి.ఎల్ సంస్థ బ్రాంచ్ మేనేజర్ బాలసుబ్రమణ్యం, శాస్త్రవేత్త శ్రీనివాస నాయుడు, పశువైద్యులు డాక్టర్ అనూష , రాస్ బాలాజీ బాల వికాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, 75 మంది రైతులు, వ్యవసాయేతర పనులు చేసే వ్యక్తులు, రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్య అన్నదానికి రూ.లక్ష విరాళం



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో కాళంగి నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ 'చెంగాళ్ళమ్మ పరమేశ్వరి ఆలయం లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి కడప జిల్లా ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన ఎర్రమల చంద్రశేఖర్ రెడ్డి శనివారం ఆలయ సహాయక కమీషనర్ ప్రసన్న లక్ష్మికి ఒక లక్ష ఒక రూపాయిలను విరాళాన్ని అందజేశారు.

## హెచ్ఐవీపట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి



**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** హెచ్ఐవీ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోర్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ సుమలత తెలిపారు. శనివారం నెరబైలు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ సునంద ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. అలాగే కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ హెచ్ఐవీ వ్యాధి అంటువ్యాధి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి సునంద కోర్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ సుమలత, ప్రతినిధి లు తులసి, సరస్వతి, కళాశాల సిబ్బంది ఉమామహేశ్వరి, పురుషోత్తం, చిరంజీవి, సాయి జయంత్, ధరణి కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం- పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రతి గ్రామంలో ప్రభుత్వం ఎంతో పరిష్టాత్మక ప్రవేశ పెట్టిన థీమ్-5 పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యతగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి నీలకంఠేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివో లీడర్లకు, ఎస్ హెచ్ జి సభ్యుల ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనం-పరిశుభ్రత ప్రజలు అందరి బాధ్యత అని, స్వచ్ఛదనం-పచ్చదనం అనే కార్యక్రమం ద్వారా పరిశుభ్రత పచ్చదనం వలన కలిగే లాభాలను ప్రజలకు తెలియచెప్పి ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు పారిశుధ్య కార్యక్రమాలు మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఫ్రైడే నాడు డ్రైడే నిర్వహించి నిలువ నీటిని పారబోయాలని ఉన్నారు. గ్రామం నర్సరీలో కావలసినన్ని ముక్కలు అందుబాటులో ఉన్నాయని స్కూల్స్ ఇతర ప్రభుత్వ సంస్థలు, రోడ్లకు ఇరువైపులా, కమ్యూనిటీ ప్లాంట్లను దాంతోపాటు ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపెంట పంచాయతీ కార్యదర్శి హబీబ్, డ్వాక్రా సంఘాలు వివో లీడర్లు,ఎస్ హెచ్ జి సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది పనితీరుపై ఆకస్మిక తనిఖీ

## విద్యుత్ వినియోగదారులతో మమేకం విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారంపై సిఎండి దృష్టి



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** తిరుపతిలోని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్పీడీసీఎల్) సిబ్బంది పనితీరు, అధికారుల అందుబాటు అంశంపై ఆ సంస్థ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ఇటీవల "డయల్ యువర్ ఎపిఎస్పీడీసీఎల్ సిఎండి" కార్యక్రమాన్ని ప్రారంభించిన అనతికాలంలోనే మరో అడుగు ముందుకేసి వినియోగదారుల విద్యుత్ సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ఎపిఎస్పీడీ సీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి, డైరెక్టర్/ప్రాజెక్ట్స్ పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్/టెక్నికల్ కే.గురవయ్యలతో కలిసి చిత్తూరు జిల్లాలోని తవణంపల్లి మండలం, తెల్లగుండ్లపల్లి గ్రామంలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఆ ప్రాంతంలో విద్యుత్ సమస్యలు, విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది అందు బాటు, సబ్-స్టేషన్లో విద్యుత్ సరఫరా వివరాలు తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సీఎండీ శివశంకర్ లోతేటి ఆ గ్రామంలో విద్యుత్ వినియోగ దారులు ఏకాంబర నాయుడు (మాజీ సర్పంచ్), సుధాకర్, విజయ కుమార్, జ్యోతిలతో మాట్లాడి విద్యుత్తు సరఫరా పరిస్థితులపై వివరాలను తెలుసుకు న్నారు. విద్యుత్‌లైన్‌ను మార్చాలని గోవర్ధన్ ఆచారి విన్నవించగా, సమస్యను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణితో మాట్లాడి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యుత్ అంశాలపై విద్యార్థులు కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ ను ఏర్పాటు చేసుకున్న వినియోగదారులతో మాట్లాడి సోలార్ విద్యుత్ ఉత్పత్తి అంశాలను అడిగి తెలుసుకున్న తర్వాత వారి గృహ విద్యుత్ బిల్లులను కూడా పరిశీలించారు. వినియోగదారులు విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరిం చారు. సిఎండిని కలిసిన పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటిని కాణిపాకంలో పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు కె.మురళీ మోహన్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాణిపాకంలో భూగర్భ విద్యుత్‌తీగల వ్యవస్థను ఏర్పాటు చేయాలని, కృష్ణంపల్లి వద్ద నూతన సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై సిఎండి స్పందిస్తూ ఈ అంశాలను పరిశీలిస్తామన్నారు.

**ఈవి-చార్జింగ్ స్టేషన్‌కు స్థల పరిశీలన...** కరెంటోళ్ళ పల్లెబాట కార్యక్రమం అనంతరం ఎపిఎస్పీ డీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి కాణిపాకం సమీపంలోని పైపల్లె సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సబ్-స్టేషన్లో ఈవి చార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులను శనివారం పరిశీలించారు. ఈవీ చార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన విధివిధానా లను సత్వరమే రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ (ఆర్‌ఐఎ) ఎం.మురళి కుమార్, చిత్తూరు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇస్మాయిల్ అహ్మద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మునిచంద్ర, మోహనమ్మ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరుణ్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సారాదేవి, చిరంజీవి, కిషోర్, సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి నందకుమార్, అగ్రికల్చరల్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, వెలుగు కార్యకర్త భానుప్రియ పాల్గొన్నారు.

# నాయుడుపేటలో దంచికొట్టిన వాన





**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన ద్విత్వా తుఫాను ప్రభావం వల్ల నాయుడుపేట ప్రాంతంలో మోస్తారు స్థాయి వర్షపాతం నమోదవు తోంది. ఈ తుఫాను కారణంగా వాతావరణంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఉదయం సమయం నుండి ఆకాశం పూర్తిగా మేఘావృతమై ఉంది. దీనితో పాటు, చలిగాలులు కూడా వీస్తున్నాయి. మోస్తారు స్థాయి వర్షం నిరంతరా యంగా కురుస్తుండటం వల్ల నాయుడుపేటలోని రహదారులు పూర్తిగా చిత్తడిగా మారిపోయాయి. రోడ్లపై నీరు నిలిచిపోవడం, బురద పేరుకుపోవడం వల్ల పాదచారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందు లు ఎదురవుతున్నాయి. పాదచారులు నడవడానికి కష్టపడుతున్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో తుఫాన్ వర్షాలు కురిసే అవకాశమున్నది. దయచేసి ప్రజలు కారణంగా భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు ప్రజలను కోరారు. ఆయన మాట్లాడుతూ శ్రీలంక సమీపంలో ఏర్పడిన అల్ప పీడనం క్రమంగా వాయుగుండం గా మారే అవకాశం ఉందని, ఫలితంగా తుఫాన్ వల్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికను జారీ చేసిందని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు తెలిపారు. అందువల్ల తిరుపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గంతో పాటు, రాయల సీమ జిల్లాల్లో తుఫాన్ ప్రభావం కారణంగా భారీ గాలులు, అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు అవసరాలు లేకుండా ఇంటి బయటకు వెళ్లకుండా ఉండాలని, పాత గృహాలు, పూరి ఇళ్లలో నివసిస్తున్న వారు సమీపంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన శరణాలయాలకు మార్చుకోవా లని, విద్యుత్ తంతులు, చెట్లు, నీటితో నిండిన ప్రదేశాలకు దూరంగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవా లని, వ్యవసాయ కూలీలు, పశుగ్రాసం కోసం బయటకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**జాతీయ రహదారుల కూడలిలో ధాబాలు, రెస్టారెంట్లలో అన్ని చోట్ల సీసీ కెమెరాలు, పటిష్టమైన సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి**

**గంజాయి మత్తుపదార్థాల వాడకం వలన కలిగే అనర్థాలపై పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్**

**మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు**

**డ్రగ్స్ వినియోగంపై సమాచారం అందించుటకు టోల్ ఫ్రీ నెంబర్ 1972**

**ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు, మున్సిపల్ కమిషనర్ జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షీ, అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, తిరుపతి, చెన్నై, నెల్లూరు నేషనల్ హైవే పిడిలు వెంకటేశ్వర్లు, రవీంద్రరావు, కొండయ్య చౌదరిలు, జిల్లా రవాణాశాఖ కమిషనర్ మురళీమోహన్, ఆర్ అండ్ బి ఎస్ఇ రాజానాయక్, పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలలో మరణాల సంఖ్య తగ్గించలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడిపే వారి మీద కేసు నమోదు చేసి జైలు శిక్ష పడేట్లుచెయ్యాలన్నారు. ప్రమాదములు తరచుగా జరిగే ప్రదేశాలను ఒక కమిటీ ద్వారా గుర్తించి తగుచర్యలు తీసుకోవాలన్నారు. గత సమావేశంలో సూచించిన విషయాలపై కార్యాచరణ గురించి చర్చించారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాన్ని నడిపే వారిపై పోలీస్, రవాణా శాఖ సమన్వయముతో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. అలాగే హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే మోటార్ సైకిల్ వారికి చట్టాల గురించి విద్యార్థులకు తెలియ చేయాలి. స్కూల్ పిల్లల తల్లిదండ్రుల చేత సమావేశం నిర్వహించి రోడ్డు భద్రతపై తగుజాగ్రత్తలు తీసుకునేలా స్కూల్ యజమాన్యంకు తెలియజేయాలన్నారు. గంజాయి మత్తుపదార్థాల వాడకం వలన ఎదుర్కోవలసిన చట్టపరమైన శిక్షలు, మానసిక శారీరక ఇబ్బందులపై కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా 42బ్లాక్ స్పాట్లు గుర్తించడం జరిగిందని, బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నారు. ఇంజినీరింగ్, ఎడ్యుకేషన్, ఎన్ఫోర్స్మెంట్, నేషనల్ హైవే, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ల సమన్వయంతో ప్రమాదాల అరికట్టుటకు అవకాశం ఉందన్నారు. హైవేమొబైల్ వాహనాల ద్వారా ఎప్పటికప్పుడు తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను గుర్తించాలన్నారు. జాతీయ రహదారుల కూడలిలో ధాబాలు రెస్టారెంట్లలో అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతి- మదనపల్లి, రేణిగుంట-నాయుడు పేట హైవేలో రంబుల్ స్ట్రిప్స్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై స్పీడ్ లిమిట్ ఇండికేటర్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అధికారులకు సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, అలా చేసిన వారి వాహనాలను సీజ్‌చేసి జరిమానా విధించాలన్నారు. సమావేశా నంతరం గంజాయి నివారణ, ఆసాంఘిక కార్యక్రమాలపాలు, మహిళలపై వేధింపుల పై ఈగల్ పోస్టర్ లను కలెక్టర్, ఎస్పి, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్లూరుపేట ఆర్‌డిఓలు రామ్ మోహన్, కిరణ్మయి, మోటార్‌వెహికల్ ఇన్స్పెక్టర్లు, డిఎస్పిలు, నేషనల్ హైవే అధికారులు, డిఎంఅండ్ హెచ్‌ఓ బాలకృష్ణ నాయక్, ఎన్ హెచ్ ఏ అధికారి భరత్ డిఎంహెచ్వో మున్సిపల్ కమిషనర్లు, ఆర్టిసి ఆర్‌ఎం జగదీష్, పంచాయతీ రాజ్ అధికారులు, జిల్లా స్థాయి క్లెయిమ్ సెటిల్మెంట్ కమిటీ రోడ్ సేఫ్టీ కమిటీ సంబం ధిత అధికారులు పాల్గొ న్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## రెయిన్‌బో పాఠశాలలో విద్యార్థులతో విద్యా వైభవం

**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట రెయిన్‌బో పాఠశాలలో జూనియర్ కిండర్ గార్టెన్, సీనియర్ కిండర్ గార్టెన్ విద్యార్థులతో విద్యా వైభవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెయిన్‌బో పాఠశాల చైర్మన్ కరస్పాండెంట్ అతాఉల్లా ఖాన్, ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు. ఐదు ఏళ్ల వయస్సు ఉన్న విద్యార్థులు తమ తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ముందు ఎంతో ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించారు. గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్, కమ్యూనిటీ హెల్పర్లు, చిన్న కథలు ఇంకా మరెన్నో కాన్సెప్ట్‌లను ఎంతో అందంగా, స్పష్టంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత అతాఉల్లా ఖాన్, మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పిల్లలకు 13 ముఖ్యమైన కరికులం గోల్స్‌పై దృష్టి పెట్టి సాధించేలా చిన్నారుల్లో సమగ్ర అభివృద్ధిని పెంపొందించేలా చిన్నపిల్లల నుండినే కమ్యూనికేషన్, కలాబరేషన్ వంటి 21వ శతాబ్ద నైపుణ్యాలను వారిలో అలవర్చించటం వాటిపై మేము గర్వపడుతున్నాం అని ఆయన తెలిపారు. అలగే విద్యారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ చిన్నారులు నేర్చుకున్న విషయాలను ఇంత అందంగా, ధైర్యంగా ప్రదర్శించడం చూసి తల్లిదండ్రులు ఎంతో ఆనందం మరియు గర్వాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహణకు ఉపాధ్యాయులు మరియు సహాయక సిబ్బందికి రైన్బో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాహేర్ బాను, అకాడెమిక్ డైరెక్టర్ మొహమ్మద్ ఆరిఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అనుభవమే అమ్మకం.. 28 కొత్త స్టోర్లతో ఏషియన్ పెయింట్స్ దూకుడు



**తిరుపతి మేజర్ న్యూస్ :** పెయింట్ అమ్మకాలకే పరిమితం కాకుండా, గృహ అలంకరణ మొత్తం అవసరాలను ఒకే వేదికపై అందించాలన్న వ్యూహంతో ఏషియన్ పెయింట్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అనుభవాత్మక స్టోర్ల విస్తరణకు శ్రీకారం చుట్టింది. రెండు రాష్ట్రాల్లో ఐదు 'కలర్ ఐడియాస్' షోరూమ్‌లు, ఇరవై మూడు 'కలర్ క్యూబ్' కేంద్రాలతో మొత్తం ఇరవై ఎనిమిది కొత్త స్టోర్లను ప్రారంభించడం ద్వారా రిటైల్ వ్యాపారంలో తన ఉనికిని మరింత బలపర్చింది. సాంప్రదాయ పెయింట్ షాప్ విధానానికి భిన్నంగా, ఈ స్టోర్లు వినియోగదారుడికి ప్రత్యక్ష అనుభూతిని అందించే విధంగా రూపుదిద్దుకున్నాయి. రంగులు మాత్రమే కాకుండా, టెక్స్చర్లు, వాల్‌పేపర్లు, వుడ్ ఫినిష్‌లను చూడడం, తాకి అనుభవించడం ద్వారా గృహ యజమానులు నిర్ణయం తీసుకునే అవకాశం లభిస్తోంది. ఇది కొనుగోలు ప్రక్రియలో వినియోగదారుడి విశ్వాసాన్ని పెంచే ప్రయత్నంగా భావించవచ్చు. ప్రీమియం గృహ అలంకరణ ఉత్పత్తులపై పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో పెట్టుకొని, మెట్రో నగరాలకతీతంగా కూడా ఈ కాన్సెప్ట్‌ను విస్తరించటం కంపెనీ ప్రధాన లక్ష్యంగా




కనిపిస్తోంది. సిద్ధిపేట, బోధన్, భైంసా, అల్వాల్ వంటి పట్టణాలతో పాటు నెల్లూరు, తణుకు, మార్టూరు, విశాఖపట్నం, విజయనగరం వంటి ప్రాంతాల్లో స్టోర్లు ప్రారంభించడం ఈ వ్యూహానికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందిన నిపుణులు వినియోగదారులకు సరైన రంగుల ఎంపికపై సూచనలివడం, ఆధునిక దృశ్య సాంకేతికతతో గదుల రూపాన్ని ముందుగానే చూపించడం ద్వారా సేవలను విలువైనదిగా మారుస్తున్నారు. దీంతో ఉత్పత్తి విక్రయంతో పాటు సేవల్లోనూ ఏషియన్ పెయింట్స్ ఆధిక్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తంగా చూస్తే, ఈ అనుభవాత్మక స్టోర్లు ఏషియన్ పెయింట్స్‌కు కేవలం మార్కెట్ విస్తరణకే కాదు, బ్రాండ్‌ను పూర్తి గృహ అలంకరణ భాగస్వామిగా నిలబెట్టే దిశగా కీలక అడుగుగా మారుతున్నాయి. వినియోగదారుడి అభిరుచులకు అనుగుణంగా డిజైన్, సాంకేతకత, వ్యక్తిగత మార్గనిర్దేశాన్ని కలిపి అందించడం ద్వారా గృహ అలంకరణ రంగంలో కొత్త ప్రమాణాలు నెలకొల్పే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోంది.

## 50 మంది నిరుపేద మహిళలకు రగ్గులు పంపిణీ

**వాకాడు, మేజర్ న్యూస్:** మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో కోట మండల కేంద్రంగా నడపబడుతున్న శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు అల్లం సాయిరాం నరేష్,సాయి వాణి,వేదాంష్,శ్రేయాన్ష్ ల ఆర్థిక సౌజన్యంతో 50 మంది నిరుపేద మహిళలకు 20వేల రూపా



యలు విలువచేసే రగ్గులను ఆలయ ధర్మకర్త,మాజీ సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి,శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవా సమితి చైర్మన్ అల్లం రమణయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దామోదరరెడ్డి మాట్లాడుతూ ప్రవాస భారతీయులైన సాయిరాం నరేష్,సాయివాణి ల వివాహ వార్షికోత్సవ వేడుకలను చిన్న కుగ్రామం లోని పేద మహిళలకు చలికి ఎంతగానో ఉపయోగపడే రగ్గులను పంపిణీ చేయడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. వారి దంపతులకు శుభాశీస్సులను,అభినందనలు తెలియజేశారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్య మాట్లాడుతూ జన్మించిన ప్రతి ఒక్కరు జన్మను సార్ధకం చేసుకోలేరని విదేశాలలో ఉంటున్నప్పటికీ స్వదేశంపై మమకారంతో పేదల పట్ల ఆర్తితో ఇటువంటి సత్కార్యం చేయడం ద్వారా జన్మను సార్ధకం చేసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతబాబు, శ్రీ షిరిడీ సాయి అక్షయ సేవా సమితి సభ్యులు పన్నగ సాయి, వెంపలూరు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్ స్వామి ఆలయం వద్ద హరికథ కాలక్షేపం

**కార్వేటి నగరం (మేజర్‌న్యూస్):** కార్వేటి నగరం లో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల్ సమయాలలో ప్రతిరోజు సాయంత్రం 4:00 గంటల నుంచి 5:00 గంటల వరకు అన్నమయ్య సంకీర్తనలు, 6:00 గంట నుంచి 7:00 గంటల వరకు హరికథ నిర్వహించడం జరుగుతుందని. భక్తులు అధిక సంఖ్యలో హాజరై దేవుని కృప పాత్రులు కావాలన్నారు.



## కోటలో ఘనంగా ఆర్.వి రమణయ్య ప్రథమ వర్ధంతి

**కోట, మేజర్‌న్యూస్:** కోటలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ఉద్యమకారుడు అంబేద్కర్ ఆశయవాది ఆర్.వి రమణయ్య ప్రథమ వర్ధంతి వేడుకలు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ ఎంబేటీ వెంకట కృష్ణ య్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలు ఎంఈఓ దారా మస్తానయ్య, బి.ఆర్ అంబేద్కర్, బందిల సురేంద్రబాబు, ఎస్.సుధాకర్,పేర్నాటి వెంకటేశ్వర్లు, ఎంబేటీ జయరాజు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గజ పూలమాల వేసి నివాళు లర్పించారు. తదుపరి ఆర్ వి రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ వ్యాప్తంగా మొట్టమొదటగా అంబేద్కరిజాన్ని, అంబేద్కర్ సిద్ధాంతాలను పల్లె పల్లెకు తీసుకుని వెళ్లి బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను చైతన్యపరిచిన ఘనత ఆర్.వి రమణయ్య కే దక్కుతుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కష్టాలను ఇబ్బందులను తీర్చేందుకు అనేక సంఘాలలో పనిచేస్తూ అంబేద్కర్ సిద్ధాంతాలను అమలుపరుస్తూ తుది శ్వాస వరకు అంబేద్కర్ భావజాలంతో బ్రతికిన వ్యక్తి ఆర్.వి రమణయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గూడురు నియోజకవర్గ వ్యాప్తంగా అంబేద్కరిస్టులు, అంబేద్కర్ అభిమానులు,ఆర్.వి రమణయ్య అభిమానులు పాల్గొన్నారు.





## శ్రీవిద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా సృజనాత్మక వేడుక

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఎస్విఐఎస్ పాఠశాలలో శనివారం నిర్వహించిన వార్షిక స్ట్రీమ్ ఎగ్జిబిషన్ లో సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, ఆర్ట్ మరియు మ్యాథమెటిక్స్, సోషియల్, తెలుగు, హిందీ, సంస్కృతం,క్రీడలు, రోబోటిక్స్, డాన్స్‌లు సందర్శకులను ఆకట్టుకుంటూ విజయవంతంగా ప్రారంభమైంది.



విద్యార్థులు రూపొందించిన అద్భుతమైన ప్రాజెక్టులు, వినూత్న ఆలోచనలు, శాస్త్రీయ ప్రయోగాలు, సృజనాత్మక కళానిర్మాణాలు ప్రతి ఒక్కరి ప్రశంసలు పొందాయి. ఈ ప్రదర్శనలో సైన్స్ మోడల్స్, రోబోటిక్స్ ప్రాజెక్టులు, టెక్నాలజీ ఆధారిత నమూనాలు, ఇంజినీరింగ్ డిజైన్లు, ఆర్ట్ ఇన్స్టాలేషన్లు, గణిత సూత్రాలు, విలువలతో కూడిన ప్రయోగాలు వంటి విభిన్న రంగాల ప్రతిభను విద్యార్థులు ప్రదర్శించారు. చిన్నారుల నుండి ఉన్నత తరగతుల వరకు ప్రతి విద్యార్థి తమ హ్యాండ్స్ ఆన్ లెర్నింగ్ అనుభవాలను సందర్శకులతో పంచుకున్నారు. ఈ ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, మన విద్యార్థుల్లోని సృజనాత్మకతను, అన్వేషణ భావనను, సమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రోత్సహించడమే స్టీమ్ ఎగ్జిబిషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈరోజు వారి ప్రతిభను సమాజం ముందు తీసుకురావడం మాకెంతో గర్వకారణం." అని తెలిపారు. సందర్శకుల రాకతో పిల్లలు మరింత ఉత్సాహంతో, ధైర్యంతో తమ ప్రదర్శనలు కొనసాగించారు. తల్లిదండ్రులు తమ పిల్లల నైపుణ్యాలను ప్రత్యక్షంగా చూసి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, భవిష్యత్తు ఆవిష్కర్తలను తీర్చిదిద్దడంలో ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.



## వన వేణుగోపాల స్వామికి పాలాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామికి శనివారం పాలాభిషేకం జరిగింది. అభిషేకం పూజలుచేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం పూజలు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహక్కులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## కృష్ణాపురం జలాశయంలో గేట్లు ద్వారా నీటి విడుదల

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలం అమ్మపల్లి పంచాయతీలో ఉన్న



కృష్ణాపురం జలాశయంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీటిమట్టం పెరగడంతో గేట్లు ద్వారా శనివారం రాత్రి విడుదల చేసినట్లు జలవనరుల శాఖ ఏఈ భాస్కరరాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 800క్యూసెక్కుల నీటిని సముద్రానికి తరలించినట్లు ఆయన తెలిపారు. జలాశయం వద్ద ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు వారు తెలిపారు. వీరి వెంట కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై సభ్యులు జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సహాపంక్తి భోజనాలను ఉపాధ్యాయులు అలవర్చుకోవాలి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు సహ పంక్తి భోజనం చేయాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య



తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్ చినబాబు సూచించారు. శనివారం రామచంద్రాపురం మండలం కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తే తమ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేస్తున్నామన్న భావన విద్యార్థుల్లో కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి విద్యార్థులకు ఆహార విషయంలో ఎటువంటి లోటు లేకుండా చేస్తున్నారని, దీనిని ఉపాధ్యాయులు గ్రహించి విద్యార్థులతో మమేకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి హేమాంబరరావు, వనమాలి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సభాపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదేమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**ఐరాల (మేజర్‌న్యూస్):** మండలంలోని ఎగువ చవటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తిరుమలయ్యగారి పల్లె హరిజనవాడలో శుక్రవారం బి.అదెమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతిరాలు కుటుంబ సభ్యులకు మెదురుమెట్ల శంకర్ నాయుడు పార్వతమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు వ్యవస్థాపకులు మెదరమెట్ల మోహన్ నాయుడు శనివారం ఉదయం రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా ట్రస్ట్ తరపున అనేక సేవా కార్యక్రమం పిల్లలు చదువులకు, గ్రామ అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారు. వారికి తిరుమలయ్య గారిపల్లి గ్రామం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగువ చవటపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ నాయుడు మద్దిపట్లపల్లి సెగ్మెట్ తెలలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ అభ్యర్థి కె.లక్ష్మీపతి తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షులు కే.దేవరాజులు గ్రామ పెద్దలు కె.రఘు గంగరాజు బి.రాజయ్య బి.ఆనందయ్య కె.నగేష్ కె.మురగేష్, కె.శ్రీనివాసులు, బి.నరసింహులు బి.మురగయ్య గ్రామ యువత బి.అదేమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్లకు రుణ మేళా

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనంలో టిట్కో గృహ



నిర్మాణ పథకం కింద లబ్ధి పొందిన లబ్ధిదారులందరికీ ప్రత్యేకంగా రుణమేళాను నిర్వహించారు. బిరద వాడ ప్రాంతంలో నిర్మించబడిన టిట్కో గృహాలను ఇప్పటికే పొందుకున్న లబ్ధిదారులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడం. ఈ గృహాలను త్వరితగతిన పూర్తి చేసి, లబ్ధిదారులకు అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయడానికి అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ లక్ష్యాన్ని సాధించే క్రమంలో, అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన గృహ రుణాలను సత్వరమే మంజూరు చేసి, వారి సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈ ప్రత్యేకమైన రుణమేళాలో, అధికారులు ముందుగానే 250 మంది లబ్ధిదారులను గుర్తించారు. వీరందరికీ గృహ నిర్మాణం కోసం అవసరమైన రుణాలను మంజూరు చేసే ప్రక్రియను సులభతరం చేయడానికి ఈ రుణమేళాను నిర్వహించినట్లు సంబంధిత అధికారులు స్పష్టం చేశారు.

## దిత్వా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### మండల తహసిల్దార్, ఎంపీడీఓ, ఎస్ఐల విజ్ఞప్తి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు పిచ్చాటూరు మండలంలోని ప్రజలు దిత్వా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని తాహసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో మహమ్మద్ రఫీ, స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈ తుఫాను ప్రభావం 29వ తేదీ రాత్రి నుండి 30 వ తేదీ, డిసెంబరు 1వ తేదీ వరకు ఉంటుందని, మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రజలు, చిన్నపిల్లలు అవసరమైతే తప్ప ఇళ్ళనుండి బయటకు రావద్దని, సమీపంలోని వాగులు, వంకలు వద్దకు వెళ్ళవద్దని కోరారు. మండలంలోని వీఆర్వోలు, విఆర్ఏ లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మూడు రోజులపాటు గ్రామాలలో అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతిరోజు తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని వారు కోరారు. పిచ్చాటూరు ఆరణియార్ ప్రాజెక్టుకు వరద నీటి ప్రవాహం ఎక్కువగా వస్తుందని, ఆరనియారు గేట్లు ద్వారా నీటిని విడుదల చేసే సమయంలో మండలంలోని నదీ పరివాహక ప్రాంతంలోని చిన్న పిల్లలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలకు, పశువులు, మేకలు, గొర్రెలకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, దండోరా మూలంగా సమాచారం అందించాలన్నారు. అత్యవసర సమయంలో తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, స్థానిక వీఆర్వో పంచాయతీ కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలన్నారు. భారీ వర్షాలకు ప్రజలకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించాలని వీఆర్వోలకు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి సూచించారు. పునరావాస కేంద్రాల్లో బ్యాటరీ, బాధితులకు కావలసిన ఆహారం, నిత్యవసర వస్తువులు వగైరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని తాహసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో మహమ్మద్ రఫీ, ఎస్సై వెంకటేశ్వర్లు కోరారు. అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్ ఆదేశాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఉపాధ్యాయులకు క్రికెట్, త్రోబాల్ మండల స్థాయి పోటీలు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు క్రికెట్, త్రోబాల్ పోటీలను మండల విద్యాశాఖ అధికారులు నిర్వహించారు. శనివారం స్థానిక బాలురు, బాలికల క్రీడా మైదానంలో ఎంఈఓ రవి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ఇందులో పురుష ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో క్రికెట్ పోటీల్లో అత్యధిక పరుగులు సాధించి ప్రతిభ కనబరిచిన 16 మంది పురుష ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఇందులో ఉపాధ్యాయులు నలుగురు, బౌల్లర్స్ నలుగురు, ఆల్ రౌండర్స్ నలుగురు, ఆఫ్ స్పిన్నర్స్ ఒకటి, లెగ్ స్పిన్నర్ ఒకటి, వికెట్ కీపర్ ఇద్దరు ఉన్నట్టు సందర్భంగా ఎంఈఓ రవి తెలిపారు. అలాగే త్రోబాల్ పోటీల్లో ప్రతిభ కనపరిచిన మహిళ ఉపాధ్యాయులు 12 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పోటీలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ప్రతిభ ఆధారంగా ఎంపికైన వీరు డివిజన్ స్థాయి పోటీలకు హాజరవుతారని ఆయన చెప్పారు.





## కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపిన శాప్ చైర్మన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో జాతీయ స్థాయి క్రీడా మౌలిక వసతుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో తిరుపతి దామినేడు ప్రాంతంలో 28 ఎకరాల భూమిని స్పోర్ట్స్ సిటీ కోసం ఆమోదం తెలిపింది. తిరుపతిని క్రీడా హబ్‌గా అభివృద్ధి చేయాలని శాప్ చైర్మన్ రవి నాయుడు చేసిన అభ్యర్థన మేరకు గతంలో తిరుపతి జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిత ప్రతిపాదనలు పంపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఆమోదం లభించడంతో, శనివారం శాప్ చైర్మన్ రవి నాయుడు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ డిఎస్‌డిఓ, కోచులు సిబ్బంది కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రవి నాయుడు మాట్లాడుతూ తిరుపతిని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ చూపిస్తున్న కృషి ప్రశంసనీయం. రానున్న రోజుల్లో దక్షిణ భారతదేశానికి తిరుపతి ప్రముఖ క్రీడా కేంద్రంగా అవతరించనుంది" అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు నరసింహా యాదవ్ పాల్గొన్నారు.

## పర్యావరణం, పచ్చదనం పెంపుదల శిక్షణలో ఎంపీడీఓ

### పర్యావరణ పరిరక్షణకు డ్వాక్రా మహిళలు నడుం బిగించాలి




**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ కోసం స్వయం సహాయక సంఘం మహిళా సభ్యులు నడుం బిగించాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుదలపై డ్వాక్రా మహిళలకు, సంఘ మిత్రలకు జరిగిన శిక్షణ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఎంపీడీఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మహిళలు పట్టుకొమ్మలన్నారు. స్వచ్ఛమైన వాయువు, వృక్షాలు, నిర్మలమైన నీటివనరులు, సహజ ఖనిజాలు, మృత్తికలు, లవణాలతో నిండిన సారవంతమైన భూమి కలిపి మానవ మనుగడకు అత్యంత ఉపయోగకరమైనవి పర్యావరణంగా పేర్కొన్నారు. డిప్యూటీ ఎంపీడీవో షణ్ముఖం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇప్పటికే బృందావనం ఏర్పాటు చేసి గ్రామాల్లో రోజు పోగవుతున్న చెత్తను సేకరించి తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి వాటి ద్వారా వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేస్తున్న విషయాన్ని ఆయన వివరించారు. దీంతో పాటు పరిశుభ్రత కూడా ప్రాధాన్యతమిస్తూ చెట్లు పెంపకాన్ని ఒక ఉద్యమంల తీసుకుపోవాలని ఆయన కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సత్యవేడు పంచాయతీ సెక్రెటరీ మునిరవికుమార్, పలువురు సెక్రటరీలు సంఘమిత్రలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ హక్కులపై గడ్డూరు గ్రామంలో అవగాహన సదస్సు



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగపరంగా కల్పించబడిన హక్కులు, చట్టపరమైన రక్షణలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని గడ్డూరు గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దాము, ట్రైనింగ్. ఎస్సై జయశ్రీ వీఆర్వో గోపాలకృష్ణ ఏపీవో హరినాథ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలోని అనుసూచిత జాతి, తెగలపై అణచివేత నివారణ చట్టం 1989 రిజర్వేషన్లకు సంబంధించిన ఆర్టికల్ 15(4), 16(4) మరియు 46 వంటి కీలక నిబంధనలను ప్రజలకు తెలియజేయడం చాలా అవసరమని పేర్కొన్నారు. మళ్లీ మండలంలో ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్న గ్రామాల్లో గ్రామసభల ద్వారా ప్రజలకు హక్కులు, రక్షణ చట్టాలు, ప్రభుత్వ పథకాలపై స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. తరువాత ట్రైనింగ్ ఎస్సై జయశ్రీ మాట్లాడారు. గ్రామంలో ఎవరైనా సమస్యలు, వేధింపులు ఎదురైతే వెంటనే మొబైల్ ద్వారా 112కు కాల్ చేయడం లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయాలని ఆమె తెలిపారు. ప్రజల భద్రత, హక్కుల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ సహాయం చేస్తారని ఆశ్వాసం ఇచ్చారు.సదస్సులో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులు ఇచ్చిన సూచనలను శ్రద్ధగా విన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మా గ్రామానికి సిసి రోడ్ నిర్మించాలని గ్రామస్తులు కోరారు అధికారులు స్పందించి వెంటనే దీనిపై ఉన్న అధికారులకు నివేదిక పంపించి త్వరలో సీసీ రోడ్లకు వేయించే విధంగా చర్యలు చేపడతామని వారు వారికి తెలియజేశారు.

# మహిళా చట్టాలను కఠినంగా అమలు చేయాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహిళలపై వేధింపులు నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను కఠినంగా అమలు చేయాలని పలువురు మహిళలు డిమాండ్ చేశారు. పద్మావతి మహిళా వర్సిటీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం తిరుచానూరు రోడ్డులోని మహిళా ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న మహిళలపై లైంగిక వేధింపులు నివారణ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే హైమావతి హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలపై దాడులు నిత్య కృత్యమయ్యాయి, అన్నిచోట్ల వారికి రక్షణ లేకుండా పోతోందనీ ఆగ్రహం వ్యక్తం చేశార. కుటుంబ పరిస్థితుల కారణంగా ఉద్యోగాలు నిర్వహించే మహిళలకూ ఈ వేధింపులు తప్పడం లేదన్నారు. మహిళలకు పని ప్రదేశాల్లో ఈ చట్టం ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థలు లైంగిక వేధింపుల నుంచి రక్షణ కలిగించడానికి ఈ చట్టన్ని కఠినంగా అమలు చేయాలన్నారు. చట్టాన్ని పాటించకపోతే యజమాన్యానికి, లైంగిక వేధింపులకు గురి చేసిన వారిపై విదించే శిక్షలను గురించి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ చట్టం మహిళల సాధికారతకు బలమైన పునాది. ఈ చట్టం సక్రమంగా అమలయితే మహిళలు ధైర్యంగా, గౌరవంగా ప్రోత్సాహంతో పని చేసే వాతావరణం ఏర్పడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ డాక్టర్ ఫర్జానా మహిళా అధ్యయన కేంద్రం రీసర్చ్ అసిస్టెంట్ డాక్టర్ ఎం.ఇంద్రాణి, వి.ప్రీతి, శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో గాలిలో దీపంలా మహిళల రక్షణ

## -జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు - బోలింగాలపాడు జయకుమార్ రెడ్డి



**తడ, మేజర్ న్యూస్:** మహిళా మరియు బాల సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఏ సతీష్ మహిళా ఉద్యోగిని లైంగికంగా వేధించిన ఘటన రాష్ట్రంలో మహిళల భద్రత ఏ స్థాయికి పడిపోయిందో స్పష్టంగా చూపిస్తోందని, ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బోలింగాలపాడు జయకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం, సూళ్లూరుపేట నియోజకవర్గం లోని తడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా భద్రత శూన్య స్థాయికి చేరిపోయిందని, ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో లైంగిక వేధింపుల పెరుగుదలను తీవ్రంగా ఖండించిన ఆయన, మంత్రి సంధ్యారాణి పీఏ సతీష్ మహిళా ఉద్యోగిని పక్కకు రావాలని బెదిరించి, అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడం దారుణమని, వెంటనే ఆయనను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక మహిళకు అన్యాయం జరుగుతుంటే ఆమెను రక్షించాల్సిన మహిళా సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి మౌనం పాటించడం, బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. టీడీపీ కూటమి పాలనలో మహిళలు, చిన్నారులు అఘాయిత్యాలకు గురవుతున్నా, హోం శాఖ పూర్తిగా చేతులు ఎత్తేసిందని, పోలీసు వ్యవస్థ అట్టడుగు స్థాయికి పడిపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనకాపల్లి నుంచి మన్యం వరకు చోటుచేసుకుంటున్న ఘటనలు, ప్రభుత్వం మహిళల భద్రతపై పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. గత వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లతో మహిళలకు రక్షణ కల్పించగా, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అవన్నీ అటకెక్కి, మహిళా భద్రత పతనమైందని అన్నారు. మహిళలపై అకృత్యాలు చేసే వ్యక్తులను కాపాడే పాలన కొనసాగితే, రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోతుందని హెచ్చరించిన ఆయన, ఈ ఘటనలో మహిళా ఉద్యోగికి న్యాయం చేయడమే కాక, మంత్రి సంధ్యారాణి పీఏ సతీష్‌ను వెంటనే అరెస్టు చేయాలని, లేకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.



# రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు తీర్థం విద్యార్థులు ఎంపిక

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని తీర్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 14 విభాగంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బంగారుపాళ్యంలో జరిగిన జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో ప్రతిభ చూపి చిత్తూరు జిల్లా తరఫున రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు లక్ష్మీపతి తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నటువంటి గంగాధర్, మిథున్ , శశికళ, 8తరగతి చదువుతున్నటువంటి యశ్వంతి,స్టాండ్ బై గా దిలీప్ విద్యార్థులు ఎంపికయ్యారని .వీరు ఈనెల విశాఖపట్నం జిల్లా అనకాపల్లి లో 29,30, తేదీలలలో జరుగుతున్నటువంటి 69వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి ఖో– ఖో పోటీలలో పాల్గొన్నరాని తెలిపారు. విద్యార్థులు ఎంపిక అవ్వడం పట్ల క్రీడాకారుల,శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడునీ ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు చైర్మన్ మోహన్ గగ్రామ పెద్దలు, గోవిందాస్వామి, షేక్ శాబుద్దిన్ గ్రామస్తులు అభినందించారు.

# రాళ్ళపాటి కృష్ణారావుకు ఘన సన్మానం



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీ వెంకటేశ్వర నాదస్వర పాఠశాలలో డోలు విభాగాధిపతి రాళ్ళపాటి కృష్ణారావు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం ఘనంగా సన్మానించారు.రాళ్ళపాటి కృష్ణారావు పదవీ విరమణ సందర్భంగా కళాశాల ఆవరణలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్, వైఎల్. శ్రీనివాసులు గారు,ఉపాధ్యాయులు, సిబ్బంది శాలువా కప్పి భారీ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ రాళ్లపాటి కృష్ణారావు తన వృత్తిని దైవంలా భావించి ఎందరికో తన విజ్ఞానాన్ని పంచిపెట్టారని చెప్పారు. గురువుగా ఆయన ఎందరో శిష్యులను తయారు చేశారని వారందరూ ఆయన బాటలో పయనించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ సంగీత నృత్య కళాశాల మాజీ ప్రిన్సిపాల్ తిరుపతి మృదంగం సుధాకర్,అఖిలభారత నాదస్వర విద్వాన్ సత్యనారాయణ,ప్రముఖ డోలు విద్వాంసులు ఊట్లవారిపల్లి ముని రత్నం,పాఠశాల హెచ్ఐ లక్ష్మీ సువర్ణ,కే. బాలచందర్,రావిపాటి సత్యనారాయణ,ఎస్.మునిరత్నం,ఎం. రామచంద్రయ్య ,ఇ.నాగరాజు,రవి ప్రభ,,కేసన్న, చంద్రశేఖర్, కృష్ణమూర్తి, ఎల్.నారాయణ, మరియు శిష్య బృందం పాల్గొని ఘనంగా సన్మానం చేశారు.


# రైతన్నల అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యం

**గంగాధరనెల్లూరు, మేజర్‌న్యూస్:** రైతన్నల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టిడిపి నాయకులు అన్నారు శనివారం నాడు మండలంలోని వేల్కూర్ పంచాయతీ పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కష్టం తెలిసిన వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మన ప్రభుత్వం వచ్చాక రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు అని అన్నారు ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్క హామీని నెరవేర్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి దేనని అన్నారు ఇందులో భాగంగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశారు అన్నారు అదేవిధంగా రైతులకు పంటల బీమా సౌకర్యం సబ్సిడీతో డ్రిప్ పైపులు ఇలా ఎన్నో సేవలు రైతులకు మన ప్రభుత్వం అందిస్తుందని మన ముఖ్యమంత్రి నాయకత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ నాయుడు జిల్లా యాదవ సాధికారిక సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ మండల అధ్యక్షులు స్వామి దాస్ సింగల్ విండో చైర్మన్ మోహన్ నాయుడు మండల కార్యదర్శి కోదండ రెడ్డి టిడిపి నాయకులు చిన్న బుజ్జి పాల్గొన్నారు.



# అయ్యప్పరెడ్డిపాళెం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం ఐదుగురికి గాయాలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మండల పరిధిలోని అయ్యప్పరెడ్డిపాళెం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదు మందికి గాయాలైయ్యాయి. గుంటూరుకు చెందిన బత్తుల శ్రీనివాసరావు, పద్మావతి, సీహెచ్ భరత్, జి మణికంఠ, బి సురేష్‌లు శబరిమలై యాత్రకు కారులో వెళ్లి తిరుగు ప్రయాదంలో శ్రీకాళహస్తిస్వామిని దర్శించుకుని గుంటూరుకు వెళుతున్న క్రమంలో మార్గమధ్యమైన అయ్యప్పరెడ్డిపాళెం జాతీయ రహదారి వద్దకు వచ్చే సరికి ముందు వెళుతున్న లారీని వెనుక నుంచి ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు, పద్మావతి, భరత్‌లకు తీవ్రగాయాలు కాగా మణికంఠ, సురేష్‌లకు స్వల్పగాయాలైయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## మంత్రి నాదెండ్ల మనోహర్‌తో దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ సమావేశం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్ , జనసేన పార్టీ నాయకులు కొట్టే సాయి ప్రసాద్ శనివారం అమరావతి జనసేన పార్టీ పీఏసీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ యొక్క నిర్మాణం, సంస్థాగత వ్యవహారాలు, స్థానికంగా ఉన్న సమస్యలు, వివిధ పార్టీ కమిటీలు ఏర్పాటు వంటి అంశాలపై సాయి ప్రసాద్ మంత్రికి వివరించారు. క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీ పటిష్టతకు తీసుకుంటున్న చర్యలను ఆయన తెలియజేశారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ రాబోయే స్థానిక ఎన్నికలకు జనసేన పార్టీని సమాయత్తం చేసే వ్యూహాలుత గురించి, పార్టీ ఆశయాలను ఉద్దేశాలను ప్రజల్లోకి ఎలా సమర్థవంతంగా తీసుకుపోవాలి అనే దిశగా సాయి ప్రసాద్ కి దిశానిర్దేశం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బూత్ స్థాయి నుండి జనసేన పార్టీని బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగించడం వంటి అంశాలపై వారు చర్చించారు.



## రైతన్న మీకోసం కరపత్రాలు పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కరపత్రాలను వెదురుకుప్పం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ మురళి ఆధ్వర్యంలో రైతులకు శనివారం కరపత్రాలు నుమొండి వెంగనపల్లి గ్రామంలో పంపిణీ చేశారు. రైతుల ఇళ్ల చెంతకు వెళ్లి ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, క్లస్టర్ కన్వీనర్ చంగల్రాయిరెడ్డి, వరప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, బూత్ కన్వీనర్ పోటుగారి శ్రీధర్, టిడిపి సీనియర్ నాయకులు గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## చెవిరెడ్డి జయమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ పరామర్శ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిరెడ్డి



మధుసూదన్ రెడ్డి మాతృమూర్తి చెవిరెడ్డి జయమ్మ ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ పర్వత చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్సీ తో పాటు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, ఢిల్లీ బాబు, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు పంచాయతీ పెన్నలపాడు గ్రామంలో శనివారం మండల అధ్యక్షుడు రావెళ్ల ముని రాజా నాయుడు రైతులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరస్తు చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను కట్టుబడి ఉన్నారని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఆయన అన్నారు. యూరియా బస్తాలకు సంబంధించి రైతులకు ఎకరాకు మూడు బస్తాలు పంపిణీ చేస్తున్నారని రైతులు దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులకు కరపత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు చైర్మన్ వరదరాజు నాయుడు, చెంచయ్య, సుబ్రహ్మణ్యం ఆచారి ,బాలరాజు, చలపతి తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు పద్ధతిన పనిచేసే పారిశుధ్య కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లించాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లాలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేసే పారిశుధ్య కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లించేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పారిశుద్ధ కార్మికుల సంక్షేమంపై సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని పారిశుద్ధ కార్మికుల జీతాలను సకాలంలో చెల్లించాలని తెలిపారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, సెలవు రోజులలో జీతాలలో కోత లేకుండా చూడాలని అన్నారు. కోత పెట్టడం వలన వారి జీవన ఆధారము కష్టమవుతుందని తెలిపారు. పారిశుద్ధ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ మంజూరయ్యేలా చూడాలని అన్నారు. ఆరోగ్య శాఖ అధికారులు మున్సిపల్ శాఖ వారు పారిశుధ్య కార్మికుల



ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

## డిసెంబరులో శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతిలో టిటిడికి అనుబంధంగా ఉన్న శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో డిసెంబరు నెలలో జరుగనున్న ఉత్సవాల వివరాలిలా ఉన్నాయి.డిసెంబరు 4న శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో సాయంత్రం 6 గంటలకు కార్తీక దీపోత్సవం. డిసెంబరు 4న శ్రీ తిరుమంగైయాళ్వార్ శాత్తుమొర. డిసెంబరు 5న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారధిస్వామివారు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. డిసెంబరు 12, 19, 26వ తేదీల్లో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారు ఆలయ మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహిస్తారు.డిసెంబరు 13న ఉత్తర నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ఉభయనాంచారులతో కలిసి శ్రీ గోవిందరాజస్వామి వారు భక్తులను అనుగ్రహిస్తారు. డిసెంబరు 14న స్వామివారి తిరువడి సన్నిధి ఉత్సవం. ఇందులో భాగంగా మధ్యాహ్నం 2 గంటలకు ఉభయనాంచారులతో కూడిన శ్రీ గోవిందరాజస్వామివారిని ఎదురు ఆంజనేయస్వామివారి సన్నిధికి వేంచేపు చేస్తారు. సాయంత్రం 5.30 గంటలకు స్వామి అమ్మవార్లతోపాటు శ్రీ ఆంజనేయస్వామివారిని మాడ వీధుల్లో ఊరేగిస్తారు. డిసెంబరు 19న శ్రీ తొండరడిపడి ఆళ్వార్ తిరునక్షత్రం. డిసెంబరు 23న శ్రవణా నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ఉభయనాంచారులతో కలిసి శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి నాలుగు మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహిస్తారు. డిసెంబరు 25న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం. డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి, డిసెంబరు 31వ తేదీ ముక్కోటి ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని ఉదయం 9.00 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో జంగమ కార్పొరేషన్ ఛైర్మన్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగమ కార్పొరేషన్ చేర్మెన్ వాసునూరు చంద్రశేఖర్ దర్శించుకున్నారు. వారికి శ్రీకాళహస్తి జంగమ కుల పెద్దలు, మాజీ కౌన్సిలర్ రవీంద్రబాబు, సుబ్బు, లోకేష్, త్యాగమూర్తి, శ్రీలక్ష్మి ఈయనకు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. వారికి ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా వాసునూరు చంద్రశేఖర్, జంగమ కులస్థులు కలసి ఊరందూరుకు వెళ్లి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు స్థానిక జంగమ కులస్థుల సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో చర్చించారు. ఈ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు, ఇందుకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.



## డిసెంబరు 3న శ్రీకపిలేశ్వరాలయంలో కృత్తికా దీపోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరాలయంలో డిసెంబరు 3వ తేదీ కృత్తిక నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం కృత్తికా దీపోత్సవం జరుగనుంది.ఈ సందర్భంగా సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు దీపారాధన, కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తారు. ముందుగా గర్భాలయంలో, తరువాత ఆలయ శిఖరంపైన దీపారాధన చేస్తారు. రాత్రి 7.30 గంటలకు పుష్కరిణి వద్ద జ్వాలాతోరణం ఏర్పాటుచేస్తారు.